ఔషధములు, హెయిర్ ఆయిల్సు, సిరాలు, స్నో వన్నెరాలకు
అన్ని రకాల గాజుసీసాలు ముఖ్యముగా తైలములకు
'పద' సీసాలు
సరసమయిన ధరలకు కొనుడు.
ది జనరల్ యేజన్సీస్,
61, సిల్వర్ జుబిలీ పార్కు రోడ్, బెంగుళూరు సిటీ.
Agents for:— SRI DURGA GLASS WORKS,
(Mysore State & Nizams Dominions.)

Reg. No. 1118. విడివత్రిక అణ్ణర.

# ఆంధ్రపత్రిక

Founder : K, NAGESWARA RAO

VOL. 30. ANDHRA PATRIKA, MADRAS. WEDNESDAY, 2-2-1944 No. 255

బాపాలాల్ అండ్ కో.,
వజ్రములు, ఆభరణములు, బంగారు, వెండి
సామానులకు నమ్మకమైన స్థలము.
రామకోటి బిల్డింగ్సు, రత్నకాబజార్, పి. టి. మద్రాసు.

## చర్చిలు ఇండియాకు వెళ్లాలి

### భారత రాజకీయ సమస్యా పరిష్కారానికి

### లండనుసభలో కార్మికనాయకుని సూచన

లండను, జనవరి 31:

నేటిదినం ఇండియా వారపుటుత్సవాల సందర్భమున లండనులో ఒక గొప్ప ఊరేగింపు సభ జరిగెను. సభకు అధ్యక్షతవహించిన కార్మిక పక్షపు కార్యదర్శి జేమ్సు మిడిల్టనుగారు మాట్లాడుచు, ప్రధాని చర్చిలు భారతదేశమునకు విమానముపై వెళ్లి జిన్నా అంబేద్కరు కాంగ్రెసునాయకుల సమావేశము నేర్పాటుచేయవలెనని సూచించిరి.

ఇంగ్లండులో ఇండియావారపు టుత్సవాలు జయప్రదంగ జరుపబడెను. భారత స్వాతంత్ర్యదినమునాడు పెక్కునగరాలలో సభలు జరిగెను. నేడు కడపటిదిన మగుటచే భారత స్వాతంత్ర్యవాంఛను బలపరచుటకు, భారత రాజకీయ నాయకులను విడుదలచేసి ప్రతిష్టంభనను అంతమొందింప వలెనని కోరుటకు ఇండియా లీగువారు ఒక గొప్ప ఊరేగింపు జరిపిరి. ఊరేగింపు ముగిసినపిమ్మట ట్రఫాల్గరు స్క్వేరులో నాటకశాల ఆవరణమున కార్మికపక్షపు కార్యదర్శి జేమ్సు మిడిల్టనుగారి అధ్యక్షతను బ్రహ్మాండమగు సభ జరుపబడెను. రష్యా అమెరికా చైనా నీగ్రో తదితర జాతులవారు వెయ్యిమందికైగా సభకు వచ్చియుండిరి. త్రివర్ణ పతాకం మధ్యస్థానమునం దుంచబడెను.

భారతజాతీయ గీతములు పాడుటతో సభ ప్రారంభమయ్యెను. టాగోరు సరోజినీదేవిగార్ల రచనలనుండి నెహ్రూ గ్రంథము నుండి కొన్ని భాగములు చదువబడెను.

#### అధ్యక్షుని ప్రసంగం

అధ్యక్షుడు ఉపన్యసించుచు భారతదేశము గూర్చి ఛార్లెసు బ్రాడ్లు, కిర్ హార్డీ, రామ్సె మాక్డొనాల్డుగార్లు చెప్పినమాటల నుదాహరించి చర్చిలుగారు భారతదేశమునకు వెళ్లి అంబేద్కరు జిన్నా కాంగ్రెసు నాయకులను సమావేశపరుప ప్రయత్నింపవలెనని ఒక సూచన గావించిరి. కాని వీరు భారత రాజకీయ ప్రతిష్టంభనను గూర్చి తన ఉపన్యాసంలో ప్రస్తావించలేదు.

సోరెన్సనుగారు మాట్లాడుచు భారతనాయకులను విడుదలచేసి జాతీయ ప్రభుత్వస్థాపనకు ప్రతిష్టంభన పరిష్కారమునకు ప్రభుత్వము వారు పూనుకొనవలెనని కోరిరి.

కృష్ణమీననుగారు మాట్లాడుచు భారత ప్రతిష్టంభనకు ఖేదమునకు కారణములను వివరించి ఈ సమయంలో బ్రిటను ప్రజలు ప్రభుత్వమునకు ఒత్తిడి కలుగజేయవలెనని కోరిరి. వందేమాతరం ధ్వనులతో సభ ముగిసెను.

ఈస్టుఎండులో హిందుస్థానీ సోషియలు క్లబ్బువారు భారత స్వాతంత్ర్య దినోత్సవం నిన్న జరిపిరి.

## భారత క్షేమము - అమెరికా సహాయం

న్యూయార్కు, జనవరి 31:—

భారతదేశములోని క్షేమాభివృద్ధి ప్రాంతములకు ఆహారము ఔషధములు త్వరలో సంపుటకు అమెరికను ఇండియను భూమిని రిలీఫు కమిటివారు తగుఏర్పాటులు గావించుచున్నారు. బిటమును ఆహారాలు ఔషధములతోపాటు డాక్టర్లను నర్సులను కూడ ఇండియాకు పంపుటకు ఈ సంస్థవాడు ప్రయత్నిస్తున్నారు. యూ జెల్టు గారి వార్ రిలీఫు కంట్రోలు బోర్డునుండి కొంత ధన సహాయం పొంద వీరు ప్రయత్నిస్తున్నారు.

(బుక్ 15 వ్రాయ)
1000 వరకలు రు 175/100 వ్రాయు. 20/
వ్యాపింగ్, పోస్టేజి ప్రత్యేకము ఒకేసారి చెయ్యి
వ్రాయలు కొను వ్యాపారస్థుల చిరునామా మీ
పత్రముపీద ఉచితముగా వ్రాయబడెను.
ఆర్డరుతోపాటు నమూనాల అడ్వాన్సుగా పంపుము
వివరములకు : మేనేజరు.
ఆంధ్రపత్రికా కార్యాలయము మద్రాసు.

## సామ్రాజ్య రాజ్యాల భవిష్యత్తు

### హాలిఫాక్సుసూచన—కనడా ప్రధాని ఖండన

ఒటావా, జనవరి 31:—

నేడు కనడా పార్లమెంటుసభలో ప్రధాని మెకెంజికింగుగారు మాట్లాడుచు ఇట్లు చెప్పిరి:"యుద్ధానంతరం బ్రిటిషుసామ్రాజ్యమునకు చేరిన రాజ్యాలన్ని ఒకేసమష్టిగ ఏర్పడియుండవలెనని జెనరలు స్మట్సు, హాలిఫాక్సుప్రభువుగార్లు ఇటీవల గావించిన సూచనలు నాకు సమ్మతముగ లేవు. శాంతి నపేక్షించు అన్నిరాజ్యాలు సమష్టిభావంతో కలసి పనిచేయవలెనని నాఅభిప్రాయం. సామ్రాజ్యరాజ్యాలే కాని చిన్న పెద్దరాజ్యము లన్నిటిలోను సమత్వం ఏర్పడవలెనని నా అభిలాష.

ఒకవారందినములక్రితం లోరంటోలో హాలిఫాక్సు ప్రభువుగారు ప్రకటించిన భావములు వ్యక్తిగతమైనవనియు, బ్రిటిషుప్రభుత్వమువారి అభిప్రాయములను వారు ప్రకటింపలేదనియు నేను తలస్తున్నాను."

## కస్తూరిబాయిగాంధి అనారోగ్యం

### గుండె నీరసం ఎక్కువైనది

బొంబాయి, ఫిబ్రవరి 1:

"నిన్నటిదినం శ్రీమతి కస్తూరీబాయిగాంధీకి గుండెపోటుతీవ్రంగా వచ్చింది. ఆమెకు నీరసం ఎక్కువైనది." అని బొంబాయి గవర్నమెంటు ప్రకటించింది.

## స్పెయిన్-జర్మనీ సంబంధాలు తెగతెంపులు?

### ఒకవారంలోనే జరుగునని అర్జెంటైనాలో వదంతులు

న్యూయార్కు, ఫిబ్రవరి 1:—

స్పెయిను ప్రభుత్వం ఈవారంలోపలనే, అక్షరాజ్యాలతో సంబంధం త్రెంచుకుంటుంది, అని అర్జెంటైనా నుండి వార్త వచ్చినది.

బ్రిటను, అమెరికా ప్రభుత్వాలు స్పెయిను ప్రభుత్వానికి చాలవత్తిడి కల్గించుచున్నవని అచటి రాజనీతిజ్ఞులు దెలుపుచున్నారు.

స్పెయిను అక్షరాజ్యాలతో సంబంధం త్రెంచుకోకపోతే స్పెయినుతో తాము రాజకీయ సంబంధాలను తెగతెంపులు చేసుకొనెదమనీ, అంతేగాక స్పెయిను దిగుమతి విధానాన్ని అమలుజరిపెదమనీ బ్రిటను, అమెరికాలు ఫ్రాంకో సేనానికి స్పష్టంగా తెలిపారు అని ఒక సుప్రసిద్ధ దక్షిణ అమెరికా రాజనీతిజ్ఞుడు దెలుపుచున్నాడు.

(ఫ్రాంకో-హోరు మంత్రాంగములవార్తలు వేరొకచో ప్రకటింపబడెను)

## గూడూరు కాంగ్రెసువాది అరెస్టు

నెల్లూరు, ఫిబ్రవరి 1:

గూడూరు కాంగ్రెసు వాదులలో ఒకరున్నూ, ఆంధ్రపత్రికా విలేఖరియునైన శ్రీ గుర్జేటి వీర సుబ్రహ్మణ్యంగారు నేడు ఇండియా రక్షణచట్టం 129 క్రింద అరెస్టు చేయబడి రిమాండులో నుంచబడిరి.

## అమెరికను రవానా విమానానికి ప్రమాదం

లక్నో, జనవరి 30:—

ఒక అమెరికను నౌకావిమానం యీవాళ ఉదయం లక్నో సివిలు విమాన స్థావరంలో నిర్బంధంమీద దిగుట తటస్థించెను. వైమానికు లెవరూ గాయపడలేరు. విమానం కొద్దిగా చెడిపోయెను.

## ఆంధ్రవిశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులకు మామిడిపూడి వెంకటరంగయ్యగారి ప్రశ్న

గుంటూరు, ఫిబ్రవరి 1:—

"నా ఉద్యోగకాలాన్ని పొడిగించ మని నేను (విశ్వవిద్యాలయం) వారిని కోరియుండలేదు. ఇది నిజమే. 12 సంవత్సరములకాలము నాశక్తి కొలది విశ్వకళాపరిషత్తుకు సేవచేసిన తరువాత కూడా విశ్వకళాపరిషదధికారులు నా శక్తి సామర్థ్యములను గ్రహించి, నేను పరిషత్తులో మరికొంతకాలము ఉండుటకు అర్హుడనన్నమాట స్వంతముగా గుర్తించవలసియుండినది. వారట్లు గుర్తించుట కిష్టము లేనప్పుడు నే నొక వేళ కోరినంతమాత్రమున వారన్యథా చేస్తారా? నేను కోరడం గౌరవమా? నాకు గాని, వారికి గాని. ఇంతకూ మూడురోజులు పొడిగించ మని మాత్రం నేను కోరినానా?"

అని శ్రీ మామిడిపూడి వెంకటరంగయ్యగారు, గత ఆదివారం ఆంధ్రపత్రికలో ప్రకటితమైన శ్రీ లక్కరాజు సుబ్బారావుగారి (విశ్వవిద్యాలయ తాత్కాలికోపాధ్యక్షులు) అభిప్రాయములనుగురించి, మా విలేఖరితో చెప్పినారు.

శ్రీ మామిడిపూడి వెంకటరంగయ్యగారిని ఉద్యోగమునుండి విరమింపచేయుట పానిక ప్రముఖులలోనూ కళాశాల విద్యార్థులలోనూ తీవ్రమైన అసంతృప్తిని కల్గించినది. మరొక 3 మాసములలో పట్టపరీక్షలు జరుగవలసియున్నవి. ఈ 3 మాసము లూ విద్యార్థులకు సమర్థుడైన ఆచార్యుని శిక్షణ అత్యావసరము. ప్రస్తుతము వెంకటరంగయ్యగారి స్థానమున సమర్థులెవ్వరూ నియమింపబడలేదు. కిసెర్చి స్కాలర్ పాఠముల చెప్పుచున్నట్లు తెలియుచున్నది. విద్యార్థులకు మునకి యేర్పాటు అంత సంతృప్తికరముగ లేదు. వెంకటరంగయ్యగారి ఉద్యోగకాల పరిమితిని కనీసము మరి 4 మాసములైనా పొడిగించిన బాగుండెడిది. ఇందుకు ఉపాధ్యక్షులు యెందుకు పూనుకొనలేదో తెలియుటలేదు. వారి కసాధ్యమనీ, అది సిండికేటు వారుమాత్రమే చేయగలరనీ సుబ్బారావుగారు మన మద్రాసు ప్రతినిధికి తెలియజేసిన విషయమ్ములు సంశయములకు తావిచ్చినవి. ఉద్యోగకాలపరిమితిని మూడు రోజులకాలము పొడిగింప ఉపాధ్యక్షులకు అధికారముండిన, మూడు మాసములకే గాక మూడు సంవత్సరముల పర్యంతమైననూ పొడిగింప ఉపాధ్యక్షున కధికారము గలదని ఇచట విశ్వసింపబడుచున్నది. విద్యాలయాధికారులకే ఇష్టంలేదనీ, అందుకే వారి ఉద్యోగకాలం పొడుగింపబడలేదనీ వినయజ్ఞులు తెల్పుచున్నారు.

తెలుగుపండితుల విషయమై శ్రీ సుబ్బారావుగారు చెప్పిన విషయములో కొంత సందిగ్ధత ఉన్నదని అనుకుంటున్నారు.

నిబంధనల మార్చు అధికారం సెనేటుకే ఉన్నదనడం పొరబాటుఅనీ, ఇది సిండికేటు వారు చేసిన స్టాండింగు ఆర్డరు నిబంధన అనీ, దీనిని సిండికేటువారు మార్చవచ్చు ననీ అంటున్నారు. విశ్వవిద్యాలయ పరిపాలనా వ్యవహారముల పరిజ్ఞానం గలవారు. సెనేటుకు. దీనితో ఏమీ సంబంధంలేదట. మల్లాది సూర్యనారాయణశాస్త్రి, సీతారామశాస్త్రిగార్ల ఉద్యోగాలను పొడిగించడంలో సెనేటువారి జోక్యం ఏమీ లేదట.

శ్రీ వెంకటరంగయ్యగారు ప్రస్తుతం విశ్రాంతి తీసుకుంటున్నారు. కాని వారితో గావించిన ప్రసంగమునందు పత్రికలలో తాము ఉద్యోగమునుండి విరమించుకొనుటను గురించి ప్రకటితమైన వార్తలు, పద్ధతి లేమకు కొంత బాధను కలిగించిందన్నారు.

2-వ పేజీ చూడుడు

## దక్షిణరషియాలో సోవియట్ విజృంభణ

### వెలెనుక్నగర ముట్టడికి ప్రబల ప్రయత్నములు

### వొలొసొవో - నోవోగ్రాడుమధ్య జర్మనుసైన్య దుర్గతి

మాస్కో, జనవరి 31:—

రష్యను పురోగామి సేన ఎస్టోనియా రాజ్య సరిహద్దులమీదనున్న నార్వా అనే పట్టణమునకు 10 మైళ్లదూరములో నున్నది. కింగిసెప్ అనే పట్టణమును పట్టుకొనుటకై రష్యనుసేన ఆ పట్టణము నెలువలను పరిసర ప్రదేశాలలోను తీవ్రంగా పోరాడుచున్నది. కింగిసెప్ అను పట్టణము లూగానదీతీరము మీద నున్నది. జర్మనుసేన నగరంలోనికి పారిపోవుచున్నది. కింగిసెప్ నగరం రష్యనులవశముకాగానే, లూగానదీతీరము వెంట జర్మనులు ఇంకా వెనుకకు పోయి నార్వా నగరమునకు 5 మైళ్ల దూరంలో మరొక పర్యాయము నిలువబడి రష్యనుసేన నెదిరించి పోరాడగలరు. వొలోసోవో పట్టణమునకున్నూ నోవోగ్రాడు పట్టణమునకున్నూ మధ్యనున్న బ్రహ్మాండమైన జర్మను సేన వెనుకకు పారిపోవుటకు అవకాశం లేక వ్యవధి లేక చాలా చిక్కుపడుచున్నది. ఆ సేన నలువైపుల రష్యనులచే పరివేష్టింపబడుచున్నది. ఈ వ్యూహంలో చిక్కుకొని ఆ జర్మను సేన నిర్మూలము కాగలదుస్థితిలో నున్నది. లూగా పట్టణమునకు ఉత్తరంగానూ, తూర్పుగానూ దక్షిణంగానూ జర్మనుసేన స్థావర మేర్పరచుకొని ఒక వలయముగా ఏర్పడి రష్యనుసేన పురోగమనమును నిరోధింపయత్నించుచున్నది కాని, రష్యనుసేన వొలోసోవోకు దక్షిణంగానూ, నోవోగ్రాడుకు పశ్చిమంగానూ విస్తరించి జర్మనుసేనను ఆవరిస్తోంది. నోవోగ్రాడుప్రాంతంలోనికి జర్మనులు విశేషంగా కొత్తసేనలనుకూడా తీసికొనివచ్చి పోరాడుచున్నారు. నోవోగ్రాడు లెనిన్గ్రాడుకు రైలుమార్గమును అడ్డముగా ఛేదించుకొని, రష్యనుసేన లూబాసుకు పశ్చిమంగా ముందంజవేసి పోవుచున్నది.

వొలోసోవోకు పడమరగా పోవుచున్న రష్యను సేన 8 రైలు స్టేషనులను 60 గ్రామాలను ఆక్రమించెను. నోవోగ్రాడుకు పడమరగా పోవుచున్న రష్యను సేన 40 గ్రామాలను ఆక్రమించెను.

రష్యను విమానాలు ఎస్టోనియా రాజ్య సరిహద్దులమీద ఎగురుచున్నవి.

#### నీప్రో పెట్రోవ్స్కు నగరంలో యుద్ధం

వైలెసుక్నగరమును వాయవ్యదిశనుండి రష్యనుసేనవచ్చి ముట్టడించుటకు ప్రయత్నములు చేస్తున్నదని జర్మను వార్తాసంఘ విలేఖరి ప్రకటించాడు. దక్షిణరష్యాలో నీప్రోపెట్రోస్కు నగరమునకు వైరృతిగా రష్యనుసేనలు విజృంభించుచున్నవనియు, చెర్కాసీకి వైరృతిగాను బెరెయా సెర్కోవుకు ఆగ్నేయంగాను తీవ్రయుద్ధము జరుగుచున్నదనియు జర్మను ప్రభుత్వప్రకటన చెల్లడించుచున్నది.

రష్యాలోని అన్నిరంగాలలోను జనవరి 30 తేదీని జర్మనుల తాలూకు 98 టాంకులు, 44 విమానాలు ధ్వంసమైనవి.

## బ్రిటను స్పెయిను సంబంధాలు

### హోర్-ఫ్రాంకో సంభాషణలు

లండను, జనవరి 31:—

మాడ్రిడులో బ్రిటిషురాయబారిగనున్న సర్ సామ్యులుహోరుగారు ఒకవారంక్రితం స్పెయిను అధ్యక్షుడు జెనరలు ఫ్రాంకోను కలసికొని బ్రిటను స్పెయినులకు సంబంధించిన ముఖ్యసమస్యలను గూర్చి చర్చించిరని యాటవరాజకీయ విలేఖరి తెలుపుచున్నాడు. రష్యాయుద్ధంలో పాల్గొనుచున్న స్పెయిను సైనికదళముగూర్చి స్పెయిను లేవులలో నిర్బంధమునందున్న ఇటలీనావల గూర్చి మొరాక్కో టాంజియర్సులో జర్మను ఏజంట్ల ప్రచారము గూర్చి యు చర్చలు జరిగెనని ఊహింపబడుచున్నది. సంభాషణల ఫలితముల గూర్చి వివరములు తెలియలేదు. కాని సర్ సామ్యులు హోరుగారి కోరికమీదనే ఈ సంభాషణలు ఏర్పాటుచేయబడినట్లు తెలియుచున్నది.

#### మాడ్రిడుకు ఆల్బప్రభువు ప్రయాణం

లిస్బను, జనవరి 31:—

బ్రిటనులో స్పెయిను రాయబారిగనున్న ఆల్బప్రభువు నేటిదినం ఉదయం లండనునుండి విమానముపై ఇచటికివచ్చిరి. వెంటనే ఒక జర్మను విమానముపై మాడ్రిడుకు ప్రయాణమైపోయిరి. రేపటిదినం ఇచ్చటినుండి మాడ్రిడుకుపోవు విమానములో వీరి కొకస్థానము రిజర్వుచేయబడి యుండెనుగాని ఒకదినం వ్యర్థపుచ్చుటకు ఏమాత్రం వీలు లేదని చెప్పుచు ఆల్బప్రభువుగారు నేడే ప్రయాణం సాగించిరి.

## కరాచివద్ద ప్రేలుడు

### నలుగురు చనిపోయిరి

కరాచి, ఫిబ్రవరి 1:

కరాచి సమీపమున మర్వతాలీ అను స్థలమున ఒక గ్రామస్థుడు ఆతని ముగ్గురు కుమారులు ప్రేలుడు ప్రమాదంవల్ల నిన్నరాత్రి చనిపోయిరి. కుదాబక్ష్ (55) అను గ్రామస్థుడు అడవిలో ఒకసుంద్రని వస్తువు కన్పించగా దానిని యింటికితెచ్చి తెరచుటకు యత్నించెను. ఆతని నలుగురు కుమారులు చుట్టూ నిలిచియుండిరి. హటాత్తుగా ఆవస్తువు గొప్ప ధ్వనితో ప్రేలెను. ఇద్దరు కుమారులు గాయాలు తగిలి అక్కడే చనిపోయిరి. తండ్రియు మరొక కుమారుడూ ఆసుపత్రికి పోయేమార్గంలో మరణించిరి. నాల్గవకుమారుడు ఆసుపత్రిలో అపాయస్థితిలో నున్నాడు.

## విద్యాపునర్నిర్మాణము

### కేంద్రసంస్థ ఉద్దేశ్యములు, ప్రాముఖ్యము

### జాన్ సార్జెంటు వివరణము

న్యూఢిల్లీ, జనవరి 31:—

యుద్ధానంతర విద్యావిధాన పునర్నిర్మాణ కార్యక్రమములో నంతర్భాగముగా, భారతదేశమునందలి విశ్వవిద్యాలయ విద్యను అభివృద్ధిపరుచుటకును, కంట్రోలు చేయుటకును ఒక కేంద్రసంస్థ యుండవలెనని సూచింపబడుచున్నది. ఈ సూచనను కేంద్ర విద్యాసలహా బోర్డువారు బరోడాలో ఆమోదించియుండిరి. ఈ సంస్థ ఉద్దేశ్యములను, ప్రాముఖ్యమును నేడు జాన్ సార్జెంటుగారు పత్రికాప్రతినిధుల సభలో ఈ క్రిందివిధముగా వివరించిరి:—

విద్యావిధాన పునర్నిర్మాణమునకు చాల ద్రవ్యము కావలసియుండుటచేత, ఉత్తరోత్తర విశ్వవిద్యాలయ విద్యకు ద్రవ్యమొసంగు బాధ్యత రాష్ట్రీయ ప్రభుత్వములకు లేకుండ కేంద్రప్రభుత్వమువారు చేయుటవాంఛనీయము కావచ్చును. ఏనప్పటికి యిప్పు డేర్పరుపదలచుచున్న సంస్థ ప్రత్యేక్షముగానైన, పరోక్షముగానైన కేంద్రప్రభుత్వమువారి కంట్రోలులో నుండదు. ఆయా విశ్వవిద్యాలయముల దైనందినపరిపాలనములో ఈ సంస్థ అనవసరమగు జోక్యము కలిగించుకొనరాదు. ఈ సంస్థ బ్రిటనునందలి 'విశ్వవిద్యాలయ గ్రాంట్ల కమిటీ' వంటిదిగా నుండవలెనని సంకల్పించుచున్నాము. దీనిని భారత విశ్వవిద్యాలయ కమిషను అని పిలువవచ్చును. లేదా మరియొక పేర పిలువవచ్చును. దానిలో ప్రభుత్వమువారితోగాని, ఏ విశ్వవిద్యాలయముతోగాని ప్రత్యక్షసంబంధము లేని కొంతమంది ప్రముఖులుండవలెను. గ్రాంట్లను నిర్ణయించుటయు, పంచుటయు విశ్వవిద్యాలయములు భవిష్యత్తులో ప్లానులు వేసికొను అవకాశమొసంగుటయు ఈ సంస్థయొక్క ముఖ్యకర్తవ్యమై యుండును. కొన్ని సంవత్సరములకు మెత్తంగా గ్రాంట్లిచ్చిన మేలు. విశ్వవిద్యాలయములకు ధనమొసంగవలసినదని ప్రజలను ప్రోత్సహించు అధికారముగూడ ఈ సంస్థకు వుండవలెను. మరియు ఈ సంస్థ యీ క్రింది పనులను నిర్వహింపవలెను.

ఒక విశ్వవిద్యాలయము చెప్పుచుదువునే మరియొక విశ్వవిద్యాలయము చెప్ప

2 వ పేజీ చూడుడు

## 'ఇది సమయంకాదు'

కెయిరో, జనవరి 31:—

స్టాలినుగారి నూతనవత్సర సందేశము తన కందగనే ఉభయ రాజ్యముల స్నేహ సంబంధముల స్థిరపరచుకొనుటకు ఒక ఒడంబడిక గావించుకొనవలెనని సూచిస్తూ యుగోస్లేవియాప్రధాని పూరిట్చుగారు స్టాలినుకొక లేఖ పంపిరి.

'ఇది సమయంకాదని' స్టాలిను ప్రత్యుత్తర మంపిరని తెలియుచున్నది.

క్రొత్తసంవత్సరపు తగ్గింపులు
అమరికమైన క్రొత్త డిజైను రిస్టువాచీలు : క్రొత్తగా దిగుమతియైనవి. గట్టి యంత్రనిర్మాణము. అందముగా నుండునవి, ప్రతి గడియారమునకు 6 రాళ్లు లివర్ సెటింగ్ అమర్చబడినవి. అన్నియు స్విస్ తయారీంపు. కాలము సరిగా చూపును. ప్రతి గడియారానికి 5 సంవత్సరాల గ్యారంటీ.


నెం. 150
క్రోమియం కేసు .... .... రు. 24
మేలురకము .... .... రు. 26
రేడియం డయల్ .... .... రు. 28


నెం. 151
క్రోమియం కేసు .... .... రు. 28
మేలురకము .... .... రు. 34
రోల్డుగోల్డు .... .... రు. 37


నెం. 152
క్రోమియం కేసు .... .... రు. 38
రోల్డుగోల్డు .... .... రు. 46


నెం. 153
క్రోమియం కేసు .... .... రు. 34
రోల్డుగోల్డు .... .... రు. 43


నెం. 154
క్రోమియం కేసు .... .... రు. 34
రోల్డుగోల్డు .... .... రు. 48


నెం. 155
క్రోమియం కేసు .... .... రు. 25
మేలురకము .... .... రు. 30

పోస్టేజ్ ప్యాకింగు అ 10. యేం 2 గడియారములకైనా ఉచితము. రు 100/-లు అంతకు పైబడిన ఆర్డరులకు 6¼% కమీషను. రు 100/-లకు పైబడిన ఆర్డర్లకు రు 10/-లు అడ్వాన్సు పంపవలెను. బాలులు యింగ్లీషులో వ్రాయుము.
JUBILEE WATCH Co. Post Box 12213, Calcutta. (A.)

కావలెను

ఇద్దరు సెకండరీ ట్రెయిన్డు మిస్ట్రెసులు, ఒక టెక్నికల్ ప్రొఫెసరైన (కట్టులో) మిస్ట్రెస్ కావలెను. కరువు బత్యముతో వారిని స్కూల్సు యివ్వబడును. 15-2-44 తేదీలోగా జి. సీతారామయ్య, హోనేజరు, సర్వతోముఖాయ్యరు ఎలిమెంటరీ స్కూలు, ఏలూరుకు వ్రాయవలెను.

ఒంగోలు పశువు ప్రదర్శనములు
వచ్చు ప్రదర్శనములు
1944 మార్చి 15 నుండి 19 వరకు
ప్రారంభకులు
శ్రీ కోంకిరామమూర్తిగారు
జి. ఐ. ఇ., ఐ. సి. ఎస్.,
(గవర్నరుగారి అశ్వైజరు)
స్టాల్సుకు వివరములకు, కార్యదర్శి, పశువుసంత సంఘము, ఒంగోలు.
టెలిగ్రాఫ్:— 'CATTLE'

టెండరు

మద్రాసు కార్పొరేషను, మద్రాసు.
వర్క్సు జీపార్టుమెంటు

నాటు యిటుకలు, స్టాకు బ్రిక్కులు, డాబా యిటుకలు, యిటుక మెరుగు, నుంద్రని పెంకులు, చదును పెంకులు, నలుచదరపు పెంకులు మొదలయిన కట్టడపు సామానులు సరఫరా చేయుటకు మద్రాసు కార్పొరేషన్ కమీషనరుగారిచే 1944 ఫిబ్రవరి 9 వ తేదీ నుండి 3 గంటలవరకు సీలువేసిన టెండర్లు తీసికొనబడును.

టెండరు పత్రములు, యితర వివరములు, మద్రాసు కార్పొరేషన్ యింజనీరుగారి నుండి తెలిసికొనవచ్చును.

కప్పన్ బిల్డింగ్సు 31—1—44 } ఓ. పుల్లారెడ్డి, కమీషనరు.

లక్కోటా ప్రశ్నలు

5 ప్రశ్నలు వ్రాసి కవరులో యుంచి సీల్సువేసి పంపిన జెమీమహిమచే ఫలితములు వ్రాసి మీసీల్డ కవరుసహా పంపుటకు రు 1/12/- సం॥కు ఫలితం నెలలవారీ రు 2.
పండిత నేమాని సోమేశం శర్మ, కాకినాడ.

INDIAN - GLUE
For the best quality and most competitive prices please write in English to:-
S. LYAL & SONS.,
26/88, Kirachi Khana, Cawnpore.

REMENSTRUATION
"REGULATOR" instantly reopens any nature of stopped menses quite safely and easily most positively within 2-3 hours, Stamp guaranteed—100 per cent success. Absolutely harmless. Highest references. Rs. 10/9.
GANGA PRASAD LABORATORY.
(Estd. 1872) Dept 100. Dacca( Bengal)

పొగాకు
(క్యూరోమోటరు క్రొత్తరకం)
ప్రశస్తమైన అమెరికాదేశపు
"టైలర్సు" మేక్.
సీజనుకు మాత్రమే ప్రత్యేకధర రు. 3/12
బి. ఎస్. ఎఫ్. మార్టు,
118, ఆర్మీనియన్ వీధి, మద్రాసు.

నవయౌవనము
ధాతుపుష్టికి, కామశక్తికి రమణవిలాసిని యుద్దమెదుకుండు పిర్యకును వృద్ధిపరచి ఎల్లరకును దాంపత్యజీవనానందం కల్గించును. డబ్బా రు. 1.
కుదసమంజరీఫార్మసీ, 184, సైదాబజారు, మద్రాసు.
ఏజంటు:—దాస్ మెడికల్ స్టోర్సు.
రాజమండ్రి: ఈశ్వరరావు ఆండ్ కో., మెయిన్‌రోడ్డు.
పాలకొల్లు:—కాంతే డ్రేడింగు కంపెని.
కాకినాడ:—నేదిన్ బార్కర్, పాదాలబజారు.
బల్లారి:—ఇ. యస్. కృష్ణయ్య, కంబిబజారు.
విశాఖపట్నం:—త్రివిధ మెడికల్ స్టోర్సు, గాంధీరోడ్.
ఉరవకొండ:—గట్టు వెంకటరాయణప్ప అండ్ సన్సు.

కావలెను

సిగరెట్ల యేజన్సీ

గొప్పరకము సిగరెట్లు, గొట్టం పొగాకుకు ప్రతిపట్టణములోను యేజంట్లుకావలెను. ఏజన్సీషరతులు ఉచితంగా పంపబడును. సిగరెట్ల శాంపిల్సుకు, పోస్టేజికి, ప్యాకింగుకు 9 అణాలు పంపుడు. వీ. పి. పి. గా పంపబడవు. 2 (2-56)

FEDERAL (INDIA) CIGARETTES MANUFACTURING CO.
P. B. 330, LAHORE.

కాశ్మీర్
దగుట అమోఘనివారిణి


## గంటల పంచాంగం

స్వభాను సం॥ మాఘ శు॥ నవమి
1944 సం॥ ఫిబ్రవరి 2 బుధవారం
బు॥ వ తె 5-37 ఫ॥ ఉ 9-36 వర్జ్యం రా 9-32 ల 11-8 ప.
శు॥ దశమి ఫిబ్రవరి 3 గురువారం
సు॥ వ తె 5-13 కృత్తి ఉ 9-28 వర్జ్యం రా 1-41 ల 3-18 ప.

## ఆంధ్రపత్రిక

స్వభాను సం॥ మాఘ శు॥ నవమి
బుధవారము

## విపరీత సూచన

తోటి మానవులలో కొందరిని అంటరానివారిగ పరిగణించడము సనాతనధర్మమునకు ప్రతికూలము. చరాచర ప్రాణికోటి యంతయు భగవత్స్వరూపమని యుద్ఘోషించు వేదవాక్కులకు విరుద్ధము; సర్వజన సమత్వమును ప్రకటించు హిందూ విజ్ఞానమునకు కళంకము. హిందువులలో విజ్ఞులగువా రెవరూ ఈవిషయాన్ని కాదనడములేదు; స్వచ్ఛమగు హిందూ విజ్ఞానములోకి, హిందూసాంఘిక వ్యవస్థలలోకి, అస్పృశ్యతవంటి దురాచారము - ఏ కారణముచేత వైతే నేమి,— ప్రవేశించినందుకు పశ్చాత్తాపపడకపోవడము లేదు. ఏ విధముగా వైనా ఈ పంకిలాన్ని తొలగించి హిందూసంఘమును అకళంకముగా చేయడానికి, హిందూ సంస్కర్తలూ, గాంధి మహాత్ముని నాయకత్వమున కాంగ్రెసువాదులూ గావించుచున్న కృషి లోకానికి తెలియని విషయము గాదు. దీని ఫలితముగా నిమ్నజాతులలో గూడ చాలమంది ప్రముఖులు మేల్కొని తమ సంఘమును సంస్కరించుకొని అన్యవర్ణములతో సరిసమానస్థితి నందుటకు ప్రయత్నించుచున్నారు. వీరి ప్రయత్నాలు చాలవరకు సఫలమగుచున్న వనుటకు అస్పృశ్యతవిషయమున గత ఇరువదియైదు వత్సరములలో కలిగిన విప్లవకరమగు మార్పే నిదర్శనము.

ఇట్టిస్థితిలో, హిందూధర్మమే తమ కష్టము లన్నిటికిని కారణమనియు, కనుక హిందూమతమును విడనాడవలె ననియు తమ అనుచరులకు హితబోధనగుచు డాక్టరుఅంబేద్కరుగారు కాన్పూరునందు గావించిన ప్రసంగము విపరీతమైనదని చెప్పకతప్పదు. మతము భగవంతునికిని, వ్యక్తిగతమగు ఆత్మకును సంబంధించిన విషయము.

దానికిని సంఘము నందలి ప్రజల పరస్పరసంబంధములకును ఏ విధమగు సంబంధము లేదు. అందుచే ఇతరులపై కోపముచే మతము మార్చుకొనుట సామెత చెప్పినట్లుండును. అంబేద్కరుగారు పలువత్సరములు క్రింద గూడ ఇట్టి సూచననే గావించిరి. కాని, ఈ విధముగ ఒక మతమునుండి మరియొక మతమునకు మారుటకు, నిమ్నజాతుల ప్రజలు అచేతనము లగు వస్తు సముదాయము గాదని, అంబేద్కరుగారి అనుచరులే ఖండించిరి. అంతటితో సతడప్పటి కా సూచనను కట్టిపెట్టెను. తాతతండ్రులనాటి మతము మార్చుకొనినంత మాత్రమున, తమ ఆర్థికస్థితి గాని సాంఘికస్థితి గాని మారదని నిమ్నజాతుల ప్రజలు దెలుసుకొని ఆ సూచన నిరాకరించిరి.

అంబేద్కరుగారి ప్రసంగమునం దాదినుండి తుదివరకును "తాము ఇతరులకంటె తక్కువవారమ"ను చిన్నతనపు భావము ప్రస్ఫుటమగుచున్నది. వారా భావమును వదలి ఆత్మవిశ్వాసము నలవరచుకొనువరకు నిమ్నజాతుల స్థితిని వీరే మాత్రము నభివృద్ధిపరుపజాలరు.

విదేశములలో ప్రచారమొనర్చుటకు భారత ప్రభుత్వముచే పంపబడిన, అంబేద్కరుగారి అనుచరబృందమునం దొకరగు ఆర్. జె. బోలెగారు గూడ ఇటీవల లండను నందు ప్రసంగించుచు, మహాత్ముడును, ఇతర సంస్కర్తలును కాంగ్రెసును సాగించుచున్న అస్పృశ్యతా నివారణోద్యమమునకు స్వార్థపరత్వము నారోపించుట శోచనీయము. తన జీవితమునంతయు నీ దేశమున నిరంకుశాధికారప దవులలో గడపి బెంగాలు గవర్నరు పదవి నధివసించి విరమించుకొనిన సర్ జాక్ వుడ్ హెడ్ వంటి వానికి గూడ ఆ విధమగు నిందలు, అసహ్యము గల్గించినవి. గాంధిజీయును, హిందూ సంస్కర్తలును నిమ్నజనోద్ధరణకొరకు తమ జీవితము నంతయు నర్పించి కృషిసల్పుచుండిరని వుడ్ హెడ్ గారానభలో చెలిపి బోలేగారి ఆరోపణల ఖండించిరి. అంబేద్కరుగారి ధోరణికిని బోలేగారి ప్రసంగములకును ఎక్కువ భేదము గనుపింపదు. ఇట్టి విపరీతవాదములు, భారతీయులలో చీలికల నధికమొనర్చి, తమ ఆధిపత్యమును నిరంతరాయముగ సాగించుకొనదలచు బ్రిటిషు సామ్రాజ్యవాదులకు తోడ్పడవచ్చును. కాని నిమ్నజాతుల అభివృద్ధిని సాధించుటకు మాత్రము మార్గమిది గాదు.

## హాలిఫాక్సు ప్రచారం

హాలిఫాక్సు ప్రభువుగారు అమెరికాలో బ్రిటిషు ప్రభుత్వప్రతినిధిగ నుండి ఇండియాను గూర్చి చేస్తున్న ప్రచారం ఇంగ్లాండునకు లాభదాయకంగా వున్నా, సత్యానికి కొంచెం దూరంగానే వుంటున్నదని చెప్పుటకు సందేహింప నక్కర లేదు.

"ఇండియాకు అరాచకానికి బదులు శాంతిని, విభజనకు బదులు ఐకమత్యము, న్యాయపరిపాలనా మే మొసంగితిమని చెప్పుకోగలము. భారతీయులలో స్వపరిపాలన బీజము నాటితిమి; ఇండియాలో జాతీయభావమును ప్రోత్సహించితిమి, అందువల్లనే వారిపుడు స్వాతంత్ర్యం కోరుచున్నారు." అని హాలిఫాక్సు ప్రభువుగారన్నారు. ఇందెంత నిజంగలదో అమెరికా ప్రజలు గ్రహింపలేరేమో గాని, భారతీయులు గ్రహింపలేకపోరు.

రెండువంద లేండ్లు పరిపాలించిన పిదప ఇండియాలో స్వపరిపాలన బీజాలు నాటినారట. విత్తనాలు నాటటానికే రెండు శతాబ్దాలయితే యింక వృక్షమయి ఫలించడానికి ఎన్ని శతాబ్దాలు కావాలో? అంతవరకు ఇండియా బ్రిటిషు అధికారపాలనక్రింద ఉండాలని హాలిఫాక్సుగారి సూచనగాబోలు: జాతీయోద్యమాన్ని అణచివేయుటకు అనేకసారులు నాయకులను జెయిళ్లకు పంపిన అధికారులు, ఆజాతీయోద్యమం పుట్టుపురోభివృద్ధులుగూడా తమ పరిపాలనా ఫలితమే అనడం చోద్యంగా వుంది. అమాయకులగు భారతీయులు స్వాతంత్ర్యం కోరడం కూడా తామే నేర్పేమని హాలిఫాక్సుగారు చెప్పుకొంటున్నారు.

ఒకవిధంగా మాత్రం అది నిజం. ఏమంటే, జాతీయ స్వాతంత్ర్యోద్యమము అధికారులు మూపెట్టిన వ్యతిరేకభావము వల్లనే పెంపొందినది. ఆ విధంగా బ్రిటిషు ప్రభుత్వం జాతీయోద్యమానికి తోడ్పడిందనే ఎంచవచ్చును. కాని యీ లికమకలన్ని అమెరికా ప్రజలకు యీ రోజులలోకూడ తెలియకుండా యుంటాయా?

## జర్మనులు రోంనగరం ఖాళీచేస్తున్నారు

### 4 రోజులలో 153 జర్మను విమాననాశనం

లండను, జనవరి 31: — రోమునగరములోని జర్మనులు ఆనగరమును ఖాళీచేసి వెళ్ళిపోవుచున్నారని రోమునగరమునుండి వచ్చిన కొందరు కొందరికులద్వారా తెలియుచున్నది. రోమునగరంలోని కొన్నిభవనములకు మందుగనులను పెట్టి ధ్వంసంచేయు నిమిత్తమై కొందరు విధ్వంసకులను మాత్రము ఆ నగరంలోఉంచి మిగిలిన జర్మనులు వెడలిపోవుచున్నారు.

కాసినోవద్ద జర్మనులు నిర్మించుకొన్న గస్టావుదుర్గశ్రేణిని తినిభీచేయుటకు జర్మను సేనానియగు ఫీల్డుమార్షలు కెస్సెలురింగు అచటకు వెండుదినములక్రిందట వెళ్ళెను. ఎంతకష్టనష్టములు సంభవించినాసరే ఆ దుర్గశ్రేణిని విడనాడకూడదని జర్మనుసేనలను హెచ్చరించెను. ఉత్తరరంగములో రోము ప్రాంతంలో జర్మను సేనలను బలముగా కట్టుదిట్టం చేసేవరకైనా గస్టావు దుర్గశ్రేణివద్ద జర్మనులు తీవ్రంగా పోరాడుతూ ఉండవచ్చును. రోము కాపువారైలుమార్గము 5 మైళ్లపొడుగున ఉన్నది. ఆ రైలుమార్గము సిస్టెర్నాకు పడమరగా ఉంది. రోము కాపువారైలు మార్గమువెంట జర్మను సేన కందకములను త్రవ్వుకొని బందోబస్తు చేసికొనుచున్నది. ఫిస్టెర్నాకు పైరృతిగా 3 మైళ్లదూరంలో నిన్నను జర్మను లొక తిరుగుదాడి జరిపిరి. కాని వెనుకకు తిరిగి తరిమివేయబడిరి. జర్మను లిప్పుడేర్పరచుకొనుచున్న యీ సైనికశ్రేణి ఆల్బానో పర్వతములకు దక్షిణంగా ఉంది.

కాసినో సమీపంలో అమెరికను సేన (1) మాంటిటూగా (2) మాంటిరోటోండో అను రెండు పర్వతములను నిన్న ఆక్రమించెను. మాంటిటూగా అను పర్వతం కాసిక్ పోర్టుకు యీశాన్యంగా 3 మైళ్లలో ఉంది. మాంటిరోటోండా అను పర్వతము కాసిక్ పోర్టుకు వాయవ్యంగా 2½ మైళ్ల దూరంలో ఉంది. మింటూర్నో ప్రాంతంలో గూడా మిత్రసేన కొలదిగా ముందుకు పోయెను. ఆరిల్లీ వద్ద ఒక పోరాటం జరిగెను. జర్మనులు యీ పోరాటములయందు విశేషంగా మరణించుచున్నారు. అమెరికనులు ఆక్రమించిన పై రెండు పర్వతములును కైరో అనే గ్రామానికి నైరృతిగాను, ఆగ్నేయంగాను ఉన్నవి. చాలా తీవ్రపోరాటం జరిగిన తర్వాత ఆక్రమించుకోబడెను. మాంటిక్రోసు పర్వత మింకను జర్మనువశమందే ఉన్నది. ఫానియానో పర్వతముల పరుపలో జర్మనులు నిర్మించిన గస్టావు దుర్గశ్రేణి కలదు. ఇది కాసియానోకు 2 మైళ్లు ఉత్తరంగా ఉంది. కాసినోనగరమునకున్న అమెరికను సేనకున్నూ మధ్య యింకొన్ని కొండలు అడ్డం వున్నాయి. కాని కాసినో మీదకు అమెరికను సేనలు ఫిరంగులను కాల్చుచునేయున్నవి. ఉత్తరపునైపు నుండి కాసినో మీదకు మిత్రసేనలు విజృంభించుచున్నవి. గస్టావుదుర్గశ్రేణిని కొంచెంగా అమెరికన్ సేన నిన్న భేదింపగల్గినది. కైరో గ్రామంలోను మాంటాగిల్లా గ్రామంలోను, జర్మనులు మిగిలియున్నారు. వారిని అచటినుండి రూపుమాపితే, కాసినోకు వాయవ్యంగా అమెరికను సేన పురోగమించినట్లగును.

గత 4 దినములలోను 153 శత్రువిమానాలు నాశనంచేయబడెను. మిత్రవిమానాలు 19 మాత్రమే నష్టమయ్యెను. నిన్నటిదినం మాత్రము 63 శత్రువిమానాలు పడగొట్టబడెను. మిత్రవిమానాలు 6 మాత్రమే నష్టమైనవి.

మగ్గుధరాసముద్ర ప్రాంత బ్రిటిషు యుద్ధనౌకాదళ సర్వసేనాధిపతియగు అడ్మిరల్ సర్ జాన్ కన్నింగుహాంగారు ఆంజియో రేవుకు వచ్చి అచటి రేవుస్థలములోని బందోబస్తులను పరిశీలించెను.

## సందేశ్ పత్రికపై అంక్ష

### జిల్లాకోర్టులో దరఖాస్తు

అహ్మదాబాదు, జనవరి 31:— జనవరి 26 వ తేదీ ముద్రితమైన సందేశ్ పత్రిక ప్రకులకు ప్రచురించిన అమ్మరాదనియు, ఆ పత్రికలన్నిటిని ప్రభుత్వ వశమొనర్చవలెననియు అహ్మదాబాదు అడిషనలు జిల్లామేజస్ట్రేటు చేసిన నిబంధన 40 క్రింద చేసినఉత్తరవు అక్రమమైందని సందేశ్ పత్రికా సంపాదకుడు శ్రీ నందలాలు చునిలాలు బోడివాలాగారు జిల్లాసెషన్సు జడ్జి ఎదుట నిన్న దినం బరిచిజను దరఖాస్తును దాఖలుచేసిరి.

## అమెరికన్ ఖైదీల యెడల జపాను క్రూరత్వము

### అమెరికా అసమ్మతి తెలిపెను

వాషింగ్టను, జనవరి 31:— ఫిలిప్పైను దీవులయందలి అమెరికను ఖైదీలయెడల జపానువారు చూపుచున్న అమానుష క్రూరత్వమునకు జనవరి 27 తేదీన అమెరికాప్రభుత్వము జపానుప్రభుత్వమునకు అసమ్మతి తెలియజేసెనని విదేశాంగశాఖవారు ప్రకటించిరి.

### యుద్ధనేరములను విచారించుటకు ఆస్ట్రేలియాలో ఉపసంఘము

కాన్బెరా, జనవరి 31:— 'సైరుతి పసిఫిక్'లో ఆస్ట్రేలియావారిపై జపాను గావించుచున్న యుద్ధనేరములను విచారించుటకు సివిల్ విచారణసంఘం పేర్పరుపబడును. దానికి క్వీన్సులాండు సుప్రీమ్ కోర్టు ప్రధాన న్యాయమూర్తి విలియమ్ వెబ్బుగారు అధ్యక్షులుగా నుండురు.' అని అటార్నీ జనరలును, విదేశాంగవ్యవహారముల మంత్రియు నగు డా॥ హెర్బర్ట్ ఇవాట్‌గారు ప్రకటించుచు యిట్లు చెప్పిరి:- ఋజువైన క్రూరకార్యములకు సంబంధించిన పూర్తి వివరములు, నేరస్థుల పేర్లు రికార్డుగా నుండుటకును, శిక్షల నిమిత్తమును మిత్రమండలి యుద్ధనేరముల కమిషనుకు నివేదింపబడును. యుద్ధఖైదీల కస్వేచ్ఛనుక్రిందను రెడ్ క్రాసు కస్వేచ్ఛనుక్రిందను నిర్వర్తింపవలసిన బాధ్యతలను జపాను నిర్వర్తింపలేదు. ఇండో - చీనా, సయామ్, మలయా, నెదర్లాండ్సు ఈస్టిండీసులందలి క్యాంపులను తనిభీచేయుటకు స్విస్ ప్రభుత్వమువారి రెడ్ క్రాసు ప్రతినిధులకు జపానువారు అనుమతి నిరాకరించిరి. ఖైదీల సహాయార్థము సప్లయిలను పాల్సెల్సును క్రమముగా పంపుటకు జపానువారు సౌకర్యము లొసగియుండలేదు. ఆహార పదార్థములు, మందులు తగినంతగాలేవని కామన్ వెల్తు ప్రభుత్వమునకు తెలియవచ్చినది.

### ప్రధాని ప్రకటన

'ఈ రాక్షస కృత్యములను కేవలము మాటలతో ఖండించి యూరకుండుట చాలదు. మనఖైదీల క్షేమమునకు బాధ్యత వహించుచున్న తటస్థదేశము సాధింపగలిగినది స్వల్పముగా నుండెను అని ప్రధాని జాన్ కర్టిన్ గారు ప్రకటించినమీదట ఇవాట్ గారు పైప్రకటన గావించిరి.

## జపాను దుర్మార్గం అమెరికా అధిక్షేపణ

వాషింగటను, ఫిబ్రవరి 1:— జపాను వశమందు యుద్ధఖైదీలుగా ఉన్న అమెరికనులను జపానువారు హింసించుచున్నారు. యుద్ధఖైదీల సంబంధమైన అంతర్జాతీయ మర్యాదలకు విరుద్ధంగా జపానువారు ప్రవర్తిస్తున్నారు. జపాను వశమందున్న ఖైదీలుగా సైనికులు మాత్రమే గాక అమెరికనుపౌరులగు స్త్రీపురుషులు కూడా ఉన్నారు. జపాను వశమందున్న యుద్ధఖైదీలను కొందరిని జపానువారు మిత్రరాజ్యాలకు ఒప్పజెప్పి, మిత్రరాజ్యాల వశమందు ఖైదీలుగా నున్న జపానువారిని బదిలీగా రప్పించుకున్నారు. ఈ ఖైదీల మార్పు జరిగినప్పుడు, జపాను వశమందుండి విడుదలై వచ్చిన ఖైదీలద్వారా అమెరికావారికి అనేక విషయాలు తెలిసినవి. జపాను వశమందున్న అమెరికను ఖైదీలను వారు పెట్టుచున్న హింసలు తెలిసెను. ఆ విషయములు తెలిసిన పిమ్మట జపానువారి క్రూరచర్యలను గూర్చి అధిక్షేపిస్తూ జపానుకు అమెరికా ఒక అధిక్షేపణ పత్రమును పంపెను. జపాను ముఖ్యపట్టణమైన టోకియో నగరంమీద అమెరికను విమానాలు దాడి జరపినప్పుడు కొందరు అమెరికను సైమానికులు జపానువారికి పట్టుపడిరి. ఈ అమెరికను సైమానికులకు జపాను అధికారులు మరణదండన విధించారు. ఆ సందర్భంలో కూడా అమెరికా ప్రభుత్వం రెండవసారి అధిక్షేపించింది. జపాను వశమందున్న యుద్ధఖైదీల నిజపరిస్థితులెట్లున్నవో స్విజర్లాండు వంటి తటస్థరాజ్యం శాలూపరెడ్ క్రాసు సంఘువారిద్వారా దరియాప్తు చేయుటకు జపాను ప్రభుత్వం అంగీకరించవలయునని అమెరికా కోరెను. కాని అట్టి దరియాప్తు జరుగుటకు వీలు లేదని జపాను ఇటీవల నిరాకరించెను. అందువల్ల తిరిగి మూడవమారు అమెరికా ప్రభుత్వం తన అధిక్షేపణపత్రమును ఇప్పుడు జపానుకు అందజేసినది. ఈ అధిక్షేపణలో 18 నింద్యారోపణలు చేయబడియున్నవి. ఖైదీలకు ఉండవలసిన పౌరకార్య సరుపాయములను జపానువారు కలుగజేయక హింసిస్తున్నారు గనుక ఇట్టిక్రూరచర్యలకు జాగ్యులైన జపాను ఉద్యోగులందరిని యుద్ధానంతరం మిత్రరాజ్యాలవారు దండించెదరని తెలియజేయుచున్నది.

## జాతీయమును, సాంప్రదాయమును మరచి దేశీయవాఙ్మయాని కపచారం చేసినారు

### తెలుగుతనమును, ఆంధ్రచరిత్రను పోషించుట విద్యార్థుల ధర్మం

### రాజమహేంద్రవరంలో శ్రీ పింగళి లక్ష్మీకాంతకవి హెచ్చరిక

రాజమహేంద్రవరము, జనవరి 30:

రాజమండ్రి ఆర్ట్సుకాలేజీ యూనియన్ డే జనవరి 29 వ తేదీ సాయంకాలము, కాలేజీ ఆవరణలో, ప్రిన్సిపాల్ రావు సాహెబు సి. డి. చెట్టిగారి అధ్యక్షతను జరిగినది.

రాజమండ్రి కాలేజీవారు ఏర్పాటుచేసిన ఉపన్యాస పోటీపరీక్షలలో ఇంగ్లీషు కప్పు కాకినాడ కాలేజీవారికి వెళ్ళెను. తెలుగు కప్పు రాజమండ్రి కాలేజీవారు నిలబెట్టుకొనగలిగిరి. కాలేజీవారు ఏర్పాటుచేసిన ఆటలలో హాకీ కప్పు అనంతపురం కాలేజీవారికి వెళ్ళెను.

ఆంధ్ర విశ్వవిద్యాలయ తెలుగు శిక్షకుడగారను శ్రీ పింగళి లక్ష్మీకాంతంగారు తెలుగుభాషలోని పదకవిత్వమును గురించి ఉపన్యసించిరి. పదకవిత్వమునకు కావలసినంత ప్రాచీనత యున్నదని నుడివిరి. పండితకవులు పదకవిత్వమును త్రోసికి వేయలేదనిరి. సామాన్యప్రజలు పదముల పాడువారిని సగౌరవముగా చూడక, వారిని పోషించనందున పదకవిత్వమునకు దుస్థితి వాటిల్లినదనిరి. రామదాసుకీర్తనలు పాడువారికి, కూచిపూడి భాగవతులకు, బొబ్బిలిపాట పాడువారిని వెనుక బహుమతుల నిచ్చిగౌరవించెడివారు. జంగంపదములు పాడుచు జంగంవారు మన యింటికి వచ్చినచో "మన్నపోతులాగున్నావు. నీకు ముష్టి యెందుకు పో పో" అనెడిరోజులు వచ్చినవనిరి.

### దేశీయ వాఙ్మయమునకు అపచారం

జాతీయమును, సంప్రదాయమును మరచి దేశీయవాఙ్మయమునకు తీరని అపచారము చేసితి మనిరి. కొండపల్లిబొమ్మలు ముచ్చటకైనను దొరకుట కష్టమగుచున్నది. ఆ బొమ్మలు తయారుచేయువారు ప్రజల ఆదరణలేమిచే స్లీడరు గుమాస్తాలుగానో, పల్లెటూళ్లో బడిపంతుర్లుగానో పొట్టను పోషించుటకు పోవుచున్నారు. కొండపల్లి బొమ్మలస్థానమును పుదుచ్చేరిబొమ్మలు ఆక్రమించిన వనిరి. కొండపల్లిబొమ్మలకు పుదుచ్చేరి బొమ్మలకు చిత్రలేఖనకు చాయాపటమునకు గల తారతమ్యమున్న దనిరి. తెలుగుతనమును పోషింపవలెనన్న, మన సంప్రదాయము నిలబెట్ట వలెనన్న, మీ విద్య సాధకము కావలెనన్న శైలవులలో మీమీ ప్రాంతముల నున్న పదకవిత్వమును పోషించి ఆంధ్రభాషకును, ఆంధ్రదేశ చరిత్రకును చేయూత నిమ్మని విద్యార్థులను హెచ్చరించిరి.

పదకవిత్వము ప్రాచీనమైనది. ఆట, పాటయిందు గలవు. పదకవిత్వము కవిత్వమునకు మొదలు అని నుడివిరి. ప్రకృతిని చూచి ముగ్ధుడై మొదట పదకవిత్వమును వ్రాసిరనిరి. క్రమక్రమముగా చారిత్రక, సాంఘిక పదకవిత్వము బయలుదేరినదనిరి. పల్నాటి వీరుల చరిత్రను పిచ్చిసుంటలవారు ఏకేటా కారం పూడిలో జయప్రదముగా జరుపుచున్నారనిరి. కాటంరాజు కథను గొల్లలు మధుఅపధములలో కూడపాడి తమజాతి అభిమానమును చూపుచున్నారనిరి. గరుడాచలమహాత్మ్యమును యానాదిభాగవతులు ఆడుచున్నారనిరి. కృష్ణలీలను గొల్లభాగవతులు ప్రదర్శించుచున్నారనిరి. కామమ్మ కథవంటి సాంఘికపదములు కూడ క్రమముగా బయలుదేరిన వనిరి. ఇట్టి పదములను అన్ని తెలుగుసమాజములలోను పోషించినచో సంపూర్ణ ఆంధ్రచరిత్రను వ్రాయుటకు వీలగునని.

పదకవిత్వములో మూడుశాఖలున్నవనిరి. పదము, సంగీతము, నృత్యము అను మూడు శాఖలున్నవనిరి. పదకవిత్వములో యీ మూడు శాఖలు అంతర్భూతమైయున్నవనిరి. ఈ మూడు శాఖలు క్రమముగా అభివృద్ధి నొందెనని. పదకవిత్వమందు రాగతాళము నకు ప్రధానములేదు. రాగతాళమునకు ప్రధానమిచ్చునది గేయకవిత్వము. త్యాగరాజకీర్తనలు గేయకవిత్వమునకు చెందినవనిరి. క్షేత్రయపదములలో నృత్యమునకు ప్రధాన మనిరి. శబ్దమునకు ప్రధాన మిచ్చునది కవిత్వమయ్యె ననిరి.

తెలుగులెనసును, ఆంధ్రత్వమును, ఆంధ్రచరిత్రను పోషింపమని విద్యార్థులను హెచ్చరించిరి.

### వెంకటరంగయ్యగారి ప్రశ్న

1-వ పేజీ తరువాయి

"నన్ను ఉద్యోగంనుండి ఏర్పరూ'త్తొలగించలేదు'. నా సంవత్సరాలు పూర్తియినుటచేత ఉద్యోగంనుంచి విరమింపచేసినారు. రిటైరుమెంటు అన్నమాటకు 'తొలగించడం' అని అర్థం చెప్పటం అసంభవ్యం. నేరం ఏదైనా చేసినవారిని 'తొలగిస్తారు'. కాని నా విషయంలో 'తొలగించడం' జరుగలేదు. నే నేమీ నేరం చేయలేదు. ఆంధ్రభాషలో ఎంతో శబ్దజాలం ఉంది. రిటైరు అన్న మాటకు సరిస్తమైన తెలుగుమాట మనం ఉపయోగించలేకపోవడం చాలా ఆశ్చర్యం. ఇది మీ పత్రికయందే కాదు, ఇతర పత్రికల్లో కూడా 'తొలగించడం' అనే మాటను వాడారు."

రాబోవు సెనేటుసమావేశంలో వెంకటరంగయ్యగారి విరమించడం గురించి చర్చకు వస్తుందని కూడా కొందరు అభిప్రాయపడుచున్నారు.

## రహస్యంగా చొచ్చుటకు జపానుసైనికుల యత్నం

### బుతిడాంగ్ వద్ద బ్రిటిషువారు ప్రతిఘటించిరి

న్యూఢిల్లీ, జనవరి 31:— ఆగ్నేయ ఆసియాయుద్ధప్రధానకార్యాలయప్రకటన యిట్లు దెలుపుచున్నది.

టిడిం ప్రాంతంలో విశేష యుద్ధచర్యలేమీ లేవు. అరఖాన్ రంగంలో రజాబిల్ ప్రాంతమందు జనవరి 30 వ తేదీని కొద్దిగా పహారా దళాల ఘర్షణలు కాల్పులు జరిగెను. టిండాన్ ఉత్తరంగా అరమైలులో నుండే ఇటాలి అను స్థలమును మలసేన లెట్టి ప్రతిఘటన లేకుండా ఆక్రమించుకొని యిపుడు బలపరుచుకొంటున్నవి.

బుతిడాంగ్‌కు వాయవ్యమునను సినోబన్‌కు తూర్పుగా కొండలలోను శత్రుసంచలనము కనబడుచున్నది.

బుతిడాంగుకు ఈశాన్యమున తూర్పుభాగమున జనవరి 29 వ తేదీ రాత్రి రహస్యంగా చొచ్చుటకు జపానుసైనికులు గావించిన యత్నము మనవారు ప్రతిఘటించిరి.

ఆర్. ఏ. యఫ్. విమానాలు క్యాబులోని జపానువిమానాశ్రయమును బాంబు చేసెను. మలయాప్రాంతం టిడింవద్ద పోర్టు బైట్ ప్రాంతాలపై కూడా మిత్రవిమానాలు దాడిజరిపెను. మిత్రవిమానాలన్నీ క్షేమముగా తిరిగివచ్చెను.

## మార్షలు దీవులలో అమెరికను సేన

### 3 జపాను నావలు సేనతో ముంచబడెను

న్యూయార్కు, జనవరి 31:— మార్షలుదీవులమీద అమెరికను సేన నిన్న ఉదయం దండయాత్రసాగించినదని జపాను సేనలు అమెరికను సేనలతో అచట పోరాడుచున్నవనియు జపానురేడియో ఇటలీ భాషలో ప్రకటించెను.

మార్షలుదీవులలో అమెరికను సైనికులు దిగిన సంగతి నిజమనునో కాదో అమెరికా ప్రభుత్వాధికారులు ధృవపరుస్తు చెప్పలేదు. అమెరికను యుద్ధనౌకాదళము పరీక్షార్థముగా కొంతసాహసం చేస్తున్నది. మార్షలు దీవుల వద్ద జపాను వారి పెద్ద యుద్ధనౌకాదళము కలదు. జపాను నౌకాదళమును పెద్ద నౌకా యుద్ధమునకు అమెరికను నావలు కన్పించుచున్నట్లుగా తోచుచున్నది. గత 10 వారాల నుంచీ మార్షలుదీవులలోని జపానుసైనిక స్థావరములమీద అమెరికను విమానాలు తీవ్రంగా బాంబులను వేయుచునే యుండెను. అయినప్పటికీ, అంతమాత్రంచేత జపానువారి కక్కడ స్థానబలిమి పూర్తిగా పోయిన వనుటకు వీలులేదు.

మార్షలుదీవులను రక్షించుటకై కొన్ని నావలలో జపానుసేనలు అచటికి వచ్చుచుండగా వానిలో మూడు జపాను నావలు ముంచివేయబడెననినేడు అమెరికా నౌకాశాఖాధికారులు ప్రకటించారు.

## సారెంటు వివరణం

1-వ పేజీ తరువాయి

సంఘ చూచుటకై విశ్వవిద్యాలయముల కార్యక్రమమును సమన్వయము చేయుట; దేశముయొక్క ఆర్థికావసరములకు తగినంతమందినే విశ్వవిద్యాలయములు తయారు చేయునట్లు చూచుట; వివిధ విశ్వవిద్యాలయములకు అవర్జమను పోటీ లేకుండ చేయుటకుగాను ముఖ్యమైన అభివృద్ధి కార్యముల నన్నిటిని పరిశీలించి సలహా నొసంగుట; అంతర్-రాష్ట్రీయ ప్రతిబంధకములను తొలగించుట; సరియైన ప్రమాణము నందుకట్టుచూచుటకు అప్పుడప్పుడు విశ్వవిద్యాలయములను తనిఖీ చేయుట; వైజ్ఞానిక సంపర్కము నేర్పరుచుట; మన విశ్వవిద్యాలయములనుండి ఉపాధ్యాయులను విద్యార్థులను విదేశములకు పంపి, విదేశములవారిని మన దేశ మాహ్వానించుట.

విశ్వవిద్యాలయముల కార్యక్రమము సమన్వయము చేయుటకును, భావి అభివృద్ధికి మార్గముదూపుటకును యేకో ఒక అ. భా. సంస్థ యుండు టవసరమని బోర్డువారు సామాన్యముగా నంగీకరించినను, ఈ సంస్థ కేవలము సలహాసంఘమైనదై యుండవలెనని కొందరు అభిప్రాయపడిరి. భావి అభివృద్ధిని కంట్రోలుచేయు టొక్కటే ఈ సంస్థ కర్తవ్యముగా నుండవలెననియు, ఇప్పటివలె ముందుగూడ రాష్

## సంగీతం స్త్రీల సొత్తు

### ఆంధ్రమహిళా గాననభలో చుండూరి రత్నమ్మగారి అధ్యక్ష ప్రసంగం

రాజమహేంద్రవరం, జనవరి 27: ఆంధ్రమహిళా గాననభ వారి యా జమాన్యమున త్యాగరాజజయంతి ఉత్సవములు జనవరి 27 వ తేదీనుండి నాలుగువారి పత్రములో జరుపబడుచున్నవి. ఉభయగోదావరి, కృష్ణా, గుంటూరుజిల్లాలనుండి పలువురు స్త్రీలు వచ్చి ఉత్సవములో పాల్గొనుచున్నారు. శ్రీమతి ఓటుకూరి లక్ష్మీకాంతమ్మ, సోమిన రేవమ్మ, దుర్గా సుబ్బులక్ష్మి, వడ్డాది సీతామహాలక్ష్మి, ఈమని సూర్యాకాంతం, తాడినాడ సీతాదేవి, మల్లమ్మ, చెరుకుమిల్లి కామేశ్వరమ్మ, ఓట్రు కామేశ్వరమ్మ, విశ్వనాథం కమలారత్నం, ఈమని మాణిక్యాంబ, చుండూరి అంజమ్మ, యస్. సీతమ్మ, టి. ప్రభావతి, యం. భానుమతిగార్లు పాటకచ్చేరీలు జరిపిరి.

అధ్యక్షతవహించిన శ్రీమతి చుండూరి రత్నమ్మగారు ఉత్సవములను ప్రారంభించుచు యిట్లు చెప్పిరి. "మన పూర్వులు అతికాలమునుండి సంగీతమునకు ప్రాధాన్యమిచ్చిరి. గీతగోవిందము, కృష్ణ కర్ణామృతము, సామవేదము మున్నగు సంగీతకావ్యములెన్నియో రచించిరి. త్యాగరాజకృతులు ఎరుగనివారు లేరు.

"శ్రీ కృష్ణుడు మురళీ వాయించగనే గోవులు వానిచుట్టు చేరినట్లు వినియంతిమి, నాగస్వరము వినగనే పాములు పడగవిప్పి ఆడుట నేడు మనము చూచుచున్నాము. మన పసిబిడ్డలు ఏడ్చునపుడు మనము జోలపాటలుపాడి ఊరడించుట నిత్యము చేయుచున్నదే.

"సంగీతము స్త్రీలసొత్తు. అందువలననే నిత్యము సరస్వతిని ఆరాధించుచున్నాము. ఎంత సంగీత పాటకుడైనను స్త్రీవలె శ్రావ్యముగాను, మాధుర్యముగాను పాడజాలడు. కావుననే మనసొత్తును మనము వృద్ధిచేసుకోవలసి యున్నది.

తమ బిడ్డలకు సంగీతము నేర్పించుట తమ విధిగా తలిదండ్రులు యెంచవలెను. సంగీతమువలన ఆనందమును, ఆరోగ్యమును, ఉత్సాహమును కలుగును.

"శ్రీమతి నాగం సుశీలమ్మగారు 11 సంవత్సరముల క్రిందట ప్రారంభించిన యీ మహిళా గానసభలకు ఒక శాశ్వత భవనము నిర్మించుటకు రాజమండ్రి పౌరులు తమ బాధ్యతగా ఎంచుకొని నిర్మించవలసి యున్నది." అని చెప్పిరి.

## నెల్లూరు జిల్లా ఉపాధ్యాయ మండలి వార్షిక సమావేశం

నెల్లూరు, జనవరి 30:— నెల్లూరుజిల్లా ఉపాధ్యాయమండలి వార్షిక సమావేశము శనివారమునాడు వి. ఆర్. హైస్కూలులో మండలి అధ్యక్షులైన శ్రీ యం. యస్. రాఘవన్‌గారి అధ్యక్షతన జయప్రదముగ జరిగినది. సభకు నెల్లూరు విద్యాశాఖాధికారి శ్రీ జఫాల్ సయ్యద్ ఖయ్యూమ్‌సాహెబ్‌గారు ప్రారంభోత్సవం జరిపిరి. పిమ్మట శ్రీ వి. యస్. వెంకటనారాయణగారు యుద్ధానంతరం విద్యాలయములకు కర్తవ్యము, వానిని ప్రభుత్వము భరించవలసిన పద్ధతి, సాన్లంటోకమిటీ నివేదికల గురించి ఉపన్యసించిరి. ఆంధ్రా టీచర్స్ ఫెడరేషన్ కార్యదర్శిని మేలలో నెల్లూరులో జరుపుటకును, అందువిషయమై తగు ఏర్పాట్లను చేయుటకును తీర్మానింపబడినది. మధ్యాహ్నము 3-30 గంటలకు తిరిగి సభ సమావేశమై రెవరెండ్ పి. ఏ. డెరాయిటర్‌గారు 'బేసిక్ ఇంగ్లీషు' విషయమై ఉపన్యసించిరి. యస్. యస్. యల్. సి. పరీక్షలో సౌష్ఠవవిషయములను లక్ష్యించు విషయమై ఆలోచించుటకు శ్రీ సి. ఏ. యం. హైస్కూలు హెడ్మాస్టర్‌గారిని, శ్రీ కె. వి. శివరావ్ (మూలూరుపేట హెడ్‌మాస్టర్) గారిని, వి. ఆర్. కాలేజీ చరిత్రోపన్యాసకులగు వోరుగంటి సుబ్రహ్మణ్యంగారిని రెవరెండ్ డెరాయిటర్ (సీటర్స్ హైస్కూల్) శ్రీ యం. యస్. రాఘవన్ (వి. ఆర్. కాలేజీ ప్రిన్సిపాల్) గారిని ఒక కమిటీగా ఏర్పాటుచేసిరి.

మద్రాసులోవలెనే ఆంధ్రజిల్లాలలో ఎక్కడనైనను వ్యాఖ్యానశిక్షణకేంద్రమును ఏర్పాటు చేయవలయునని తీర్మానించిరి.

### కీ॥ శే॥ అల్లాడి కేదారి

వనంజల్, జనవరి 29:— నిన్న సైన్యప్రముఖులను నిరంతర అన్నదానపరులైన శ్రీ అల్లాడి కేదారిగారు మరణించినందున సానుభూతి తెలుపుటకై నేడు యిచట దుకాణములు మూయబడినవి.

### ఆర్యవైశ్య యువజనసంఘము

జనవరి 26: గూడూరు ఆర్యవైశ్య యువజనసంఘమువారు 'వాసవీవిలాస్' నందు పరుచూరి సుబ్రహ్మణ్యంపంతులుగారి అధ్యక్షతక్రింద సమావేశమైరి. శ్రీ రాచపుడుసు సుబ్రహ్మణ్యంపంతులుగారు విజ్ఞానమును గురించి ఉపన్యసించిరి.

## 'రాష్ట్రవార్తలు'

మా విశేషము పద్దనుండి

### నెల్లూరు

జనవరి 30: గత సోమవారం సాయంత్రం 6 గంటలకు నెల్లూరు పురమందిరమున నవీంద్ర విజ్ఞానసమితి ప్రారంభోత్సవము మాజీమంత్రి శ్రీయుత ఔజవాడ గోపాలరెడ్డిగారిచే జరుపబడినది. శ్రీ సుబ్బం జంగటి సుబ్బరామయ్యగారు అధ్యక్షతవహించిరి.

### మదనపల్లి

జనవరి 30: ఆంధ్రులకు ప్రత్యేక రేడియోస్టేషను కావలెననీ, ఆర్. యస్. పండితోగారి మృతికి సానుభూతిని ప్రకటించుచు రెండు తీర్మానములను మదనపల్లి మహిళామండలివారు శ్రీమతి కె. సుందరాబాయిగారి అధ్యక్షతను సమావేశమై ఆమోదించిరి.

### గూడూరు

జనవరి 31: ఈదినము ఉష్ణయం శ్రీ సుబ్బరాయశాస్త్రి వీరసుబ్రహ్మణ్యంగారిని గవర్నరుగారి రాకనిమిత్తమును 'క్విట్ ఇండియా' ప్రోగ్రామును నల్లజండాలతో జరుపుతారేమోనను అనుమానముతో సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు తమ పోలీసుబృందంతో వచ్చి అరెస్టుచేశారు.

### అవనిగడ్డ

జనవరి 31: బందరు ఆంధ్రా డ్రమెటిక్ కంపెనీవారు హరిశ్చంద్రనాటకమును 29 వ తేదీ రాత్రి ప్రదర్శించిరి. తత్సందర్భమున దివితాలూకా తహసీల్దారుగారు శ్రీ సదాశివరావుపంతులుగారు హరిశ్చంద్రపాత్ర ధరించిన గ్రామజ్ఞాది సూర్యనారాయణగారికి ఒక పతకమును, శ్రీగడియారము సూర్యనారాయణగారు ఒక రజతపాత్రను బహూకరించిరి.

### గుంటకల్

జనవరి 30: నిన్న సాయంత్రం శ్రీ పాదాల సుబ్బన్నగారి అధ్యక్షతక్రింద గుంటకల్ స్కౌటెంబర్ల సమావేశం జరిగింది. సభకు 60 మంది హాజరైనారు. దేశపరిస్థితులను గురించి, సంఘ ఆవశ్యకతలను గురించి చెప్పిరి. బీదప్రజలకు వస్త్రంకలిగిస్తున్న కల్లుపాకలను వెంటనే మూయించవలసినదిగా ప్రభుత్వమును కోరుచూ తీర్మానాలు చేశారు.

### రాజమహేంద్రవరము

జనవరి 30: శ్రీమతి పరోణికిని - (శ్రీ బచ్చు సత్యానందంగారి కుమార్తె) శ్రీ చాదగళ్ల శ్రీరామ లక్ష్మీనరసింహ మూర్తిగారికిని 28 వ తేదీ ఉదయము దానరాయిపేటలో వివాహము జరిగెను.

శ్రీమతి కూచిమంచి సీతారామ లక్ష్మీకిని (కాంగ్రెసు ప్రచారకులగు శ్రీ కూచిమంచి శాస్త్రిగారి సోదరి) మూలపూడి రామచంద్రరావుగారికిని నేటి ఉదయము కీరభద్ర పురములో వివాహము జరిగెను.

### నరసరావుపేట

జనవరి 30:—బంగోలు తాలూకా ఛేదరకొండ వాస్తవ్యులు ఛేదరకొండ వెంకట సుబ్బారావుగారిచే గడచిన సోమవారము సాయంత్రము పి. చెరయ్య బ్రదర్సు వేడైన పాటకచ్చేరీ జరుపబడినది. స్థానిక పుర ప్రముఖులు, వుద్యోగ వుద్యోగేతరులు పలువురు హాజరైరి.

స్థానిక శ్రీ కుసుమహంతనాథ భక్త సమాజమువారి అధ్యక్షతన శ్రీ పట్టాభిరామస్వామివారి ఆలయమునందు మొన్న టి సాయంత్రము విజయనగర మహారాజావారి కళాశాలలో ఆంగ్లభాషాధ్యాపకులు శ్రీ మేడూరి శ్రీరామమూర్తిపంతులుగారు "శ్రీ కుసుమహంతస్వామి బాబా"గారి జీవిత, ఉపదేశముల గురించి, యింగ్లీషు లెక్చరు భాషలలో నుపన్యసించిరి.

### గుంటూరు

జనవరి 30: గత ఆదివారం సాయంకాలము తూనుగుంట్లవారి తోటలో శ్రీయుత ముద్ది సుదర్శనము, ఆంధ్ర ఇన్సూరెన్సు కంపెని లిమిటెడ్ మ్యానేజింగు డైరెక్టరు శ్రీయుత పార్థసారథి నాయుడుగారికి, కార్యదర్శి శ్రీయుత డి. యస్. సుబ్రహ్మణ్యం ఎం. ఏ. శ్రీయుత టి. శ్రీరాములు, మ్యానేజింగు డైరెక్టరుగార్లకు గొప్ప విందొకటి జరిగింది. గుంటూరు పురప్రముఖులందరు హాజరైరి.

శ్రీ రాజి బి॥ తెల్లాకుల జాలయ్యశ్రేష్ఠిగారు ఆంధ్రసంస్థలలో ఈ కంపెనీని యింతే అభివృద్ధిలోకి తీసుకొని వచ్చిన శ్రీయుత పార్థసారథినాయుడుగారికిని, శ్రీ శ్రీరాములుగారికిని మిక్కిలి కొనియాడుచు, కార్యదర్శి సుబ్రహ్మణ్యంగారు "హ్యాప్పియర్" పత్రములో కృతజ్ఞులైన మొదటి ఆంధ్రవైశ్యులకును, అభినందించిరి.

ఉదయం గుంటూరు జిల్లాలోనున్న ఆంధ్ర ఇన్సూరెన్సు కంపెనీ రీజియంట్లు శ్రీయుతులు పార్థసారథినాయుడు, డి. సుబ్రహ్మణ్యం గార్లకు గొప్ప టీపార్టీ విందుయిచ్చి, సన్మానించారు. వారికి రీజియంట్ల కోరికలు విన్నవించారు.

## రాష్ట్రంలో ఆహారసమస్య

### పట్టణములలో 10 రోజుల్లో అమలు

తిరుపతి

జనవరి 30: త్వరలోనే ఇచట బియ్యం రేషనింగ్ అమలుజరుపబడునని తెలియుచున్నది. స్థానిక రేషనింగు ఆఫీసరుగారు రేషనింగు విషయముల ప్రజలలో ప్రచారము చేయుచున్నారు. చిత్తూరుజిల్లా కలెక్టరుగారు తిరుపతి కవరేజీలో బియ్యమును తెప్పించి నిల్వచేయుటకు ఏర్పాట్లుచేయుచున్నారు. ఇటీవలనే మద్రాసు ఆహారరేషనింగ్ డిప్యూటీకంట్రోలరు వి. పానుమంతరావుగారు వచ్చి రేషనింగు ఏర్పాట్లను తనిఖీచేసి వెళ్ళినారు. ఫిబ్రవరి రెండవ వారంలో రేషనింగు అమలు జరుగుతుందని తెలియుచున్నది.

### నెల్లూరులో ధరల పెరుగుదల

జనవరి 31: బియ్యంధర బస్తా రు18-2-0 నుంచి రు 23-12-0 వరకూ పెరిగింది. సహకారసంఘముల డిపోలలో బియ్యం పూర్తిగా లభించుటలేదు. పాతధాన్యం ధర పుట్టి 130 నుండి రు 175/- వరకూ పెరిగింది. ముందుముందు ధాన్యం అసలు లభించబోదు అనే అనుమానాలూ ఏర్పడుతున్నాయి.

### మార్కాపురంలో కొరత

జనవరి 30: ఈ పట్టణంలోనూ, పరిసర గ్రామాల్లోనూ ఆహారధాన్యం తక్కువగా ఉంది. పంజాబ్ నైజాం ప్రాంతములనుండి ప్రభుత్వం ధాన్యం తెప్పించినదూ లోటు లాదునట్లుకన్పించదు. స్థానిక ఫుడ్ కౌన్సిల్ మెంబరు శ్రీ బండి రామిరెడ్డిగారు ఈ విషయమై పై అధికారులకు వ్రాసినట్లు తెలియుచున్నది.

### కాకినాడ

జనవరి 30: సెంట్రల్ బోర్డు రెసెన్యూమెంబర్లుగనున్న, కీల్ గార్లు విచ్చేసిన సందర్భమున పాగాకు చుట్టల వ్యాపారస్థుల సంఘం తరపున యిచ్చిన విజ్ఞాపనకు జవాబుగా చుట్టలపై అమ్మకం పన్ను తీసివేయడానికి ప్రయత్నములు జరుగుతున్నాయనీ, పొత్తిపాగాకు చువుకరకంమీద డ్యూటీ త్రుంచివేయుటయం, రూపాయి పాదలాకు తక్కువ ఖరీదుగల వాటిపై డ్యూటీ తీసివేయడం గురించి సెంట్రలు అసెంబ్లీలో ఆలోచించబడుననియు, పాగాకుమీద చీటీలు కట్టవక్కరలేకుండా వాటి సెంబర్లు, మార్కులు, కూపనులు చుట్టలమీదనే స్పష్టంగా వ్రాయవచ్చుననియు చెప్పిరి.

### పెనుగంచిప్రోలు

జనవరి 29: నందిగామతాలూకా, బోర్డు టీచర్సు యూనియను సంఘ మహాజన సభ సమావేశము 23-1-44 వ తేదీ ఆదివారం నాడు పెనుగంచిప్రోలు బోర్డు హయ్యరు ఎలిమెంటరీ బాలుర పాఠశాల భవనములో శ్రీయుత బసవరాజు భావనారాయణగారి అధ్యక్షతక్రింద జయప్రదముగా జరుపబడెను. శ్రీయుత బుబుసు సత్యనారాయణగారు ప్రారంభోపన్యాసమును గావించిరి. శ్రీయుత డి. వెంకటనారాయణగారు (గోళ్ళమూడి) తాలూకాబోర్డు పాఠశాలల బాలబాలికలకు, విద్యావిషయమునను ఆటల పోటీల యందును గెలుపొందిన వారలకు రెండు రజత పాత్రలను, (రోలింగ కప్పులను) యితర బహుమతులను, బహూకరించి, తాలూకా యంతటను ఆదర్శ ప్రాయులుగా, విద్యాభిమానమును నెల్లడింపవలెనని.

### నిడదవోలు

జనవరి 30:—పశ్చిమ గోదావరి జిల్లాలోని బోర్డు హయ్యరు ఎలిమెంటరీ స్కూళ్ళ బాలబాలిక లందరపున్న, నేడు బోర్డు గరల్స్ హయ్యరు ఎలిమెంటరీ పాఠశాలలో జిల్లాబోర్డు అధ్యక్షులు శ్రీ గ్రంధి వెంకటరత్నాయుడుగారి అధ్యక్షతను పాఠశాల పరీక్షలు జరుపబడెను. పోటీ పరీక్షలలో జిల్లాలోని 36 హయ్యరు ఎలిమెంటరీ పాఠశాలల విద్యార్థులు పాల్గొనిరి. నిడదవోలు బోర్డు బాలికాపాఠశాల పూర్వ విద్యార్థిని మిస్. కె. వసంతాదేవి ఈ పోటీపరీక్షల ఆవశ్యకతనుగురించి ఉపన్యసించిన పిమ్మట ఉదయంనుండి సాయంత్రంవరకు గానము, సంగీతము, వక్తృత్వ పోటీలు జరిగెను. సంగీతపోటీలో 14 బాలికలున్నూ, వక్తృత్వ పోటీనో 34 గురు విద్యార్థులున్నూ పాల్గొనిరి. సంగీతంలో ఊచర కమల (తణుకు), సాక మాణిక్యము (నిడదవోలు), అబ్బరాణి (తణుకు) పి. కౌసల్య. కమల, తణుకు, యు. సత్యవతి జుర్నూరు, ఎస్. సి. కౌసల్య. రుక్మిణమ్మ, పోడూరు గార్లకున్నూ వక్తృత్వపోటీలో జి. పుణ్యయ్యశాస్త్రి, (పిప్పర) కె. రాజేశ్వరశాస్త్రి (పెండ్యాల), పి. కృష్ణమూర్తి (పేరంపేట) బి. బాలిరాజు (పోడూరు) ఇ. సీతారామయ్య (సిద్ధాంతం) గార్లకున్నూ, స్పెషలు ప్రైజులు ఎ కమలమణి (కాపవరం), వై. అన్నపూర్ణ, యు. సత్యవతి గార్లకును యివ్వబడెను.

### శ్రీశాకుళం

జనవరి 30: రాష్ట్ర ఫుడ్‌కంట్రోలరు యస్. సి. గ్రబ్‌గారు గతవారం ఇచటికి వచ్చి రేషనింగువిషయమై స్థానికాధికారులతోనూ, పురప్రముఖులతోనూ చర్చించిరి. రేషనింగు విషయమై ప్రజలు భయపడనవసరంలేదనీ, ప్రజలందరికీ, వారి అవసరాలకు తగ్గట్టుగా ఆహారపదార్థముల సర్దుబాటుచేయుటే రేషనింగుయొక్క ముఖ్యోద్దేశ్యమనీ వారు ప్రజలకు చెప్పారు.

### కడపజిల్లా ఆహారసంఘ సమావేశం

జనవరి 30: గత మంగళవారం యస్. కృష్ణస్వామిగారి అధ్యక్షతన జిల్లా ఆహార సంఘం సమావేశమైంది. రైతుల సౌకర్యార్థం చూస్తున్న అనేక సమస్యలనుగూర్చి చర్చించిరి. రైతుల వ్యవసాయ ఖర్చుల పేరు సరళమగ మనినించి, అధికారులు జిల్లా అంతటా న్యాయమైన ఒకే ధర ధాన్యములకు నిర్ణయించు టవసరమని వీరు సూచించిరి. జొన్న, రాగి, సజ్జలు న్నగు ధాన్యములధరలను, యుద్ధానికి పూర్వపు ధరకు రెండురెట్లు హెచ్చించవలసిందనికూడా వీరు ప్రభుత్వాన్ని కోరినారు.

### గుంటూరుజిల్లా ఆహార సంఘ సమావేశం

ఫిబ్రవరి 1:—జిల్లాకలెక్టరుగారి పర్సనల్ అసిస్టెంటు అజీజ్ సాహెబ్‌గారి అధ్యక్షతను జిల్లా ఆహార సంఘసమావేశం జరిగింది. నగరములో విరివిగా సహకార సంఘపుపోలను స్థాపించి బియ్యంధరను తగ్గించి, కంట్రోలు చేయడానికి నిర్ణయం జరిగింది. పులవలు, ఇతర పప్పు ధాన్యం తెప్పించుటను ఏర్పాట్లు జరిగాయనీ ఆ సరుకు త్వరలోనే వస్తుందనీ అధ్యక్షులవారు చెప్పారు.

### నిడదవోలునుంచి బియ్యం ఎగుమతి

జనవరి 30:—ఈ ప్రాంతమంచి నెల మొదటితేదీనుంచి 27 వ తేదీవరకు విశాఖపట్నం, బొబ్బిలి, విజయనగరం ప్రాంతాలకు 27 వాగన్లు కొచ్చినవి. కూనూరు, కోయంబత్తూరు, ఉదగమండలం ప్రాంతాలకు 67 వాగనులు బియ్యం ఎగుమతి అయినట్లు తెలుస్తున్నది.

### సీతారాంపురంలో బియ్యంజప్తు

జనవరి 30: గత గురువారం ఈ గ్రామం ద్వారా అంబఖండిగ్రామంనుండి రాజాం సంతకు అమ్మకంనిమిత్తం తీసుకొనిపోవుచున్న 5 బండ్ల బియ్యం బస్తాలను పాలకొండ తహసీల్దారుగారు ఇండియారక్షణ చట్టంక్రింద పట్టుకొని వాలిజకలసి సహకార సంఘంస్టోర్సుకు అప్పజెప్పిరి.

### కర్నూలులో ఏర్పాట్లు

జనవరి 29: రేషనింగ్ ప్రవేశపెట్టుటకు చురుగ్గా ఏర్పాట్లు జరుగుచున్నవి. ఇందు కేర్పడిన సిబ్బందివారు తయారుచేసిన లెక్కలవల్ల ఇచట 10,103 కుటుంబాలున్నట్లు తెలియుచున్నది. బియ్యంమాత్రం ఆహారంగా వాడేవారు 1346 కుటుంబాలు, పెట్టగాన్నాల కలవడినవారు 40 కుటుంబాలు రెండుకాలాలున్నవారు 8717 కుటుంబాలు ఉన్నట్లు తెలుస్తోంది. రేషనింగు ఆఫీసరు వి. వెంకటస్వామినాయుడుగారు, ప్రజలలో రేషనింగ్ అమలుజరిగిన అనంతరం జరుగవలసిన కార్యములగురించి ప్రచారం చేయుచున్నారు.

మీ కేశములను కాపాడుటనే సాధనము

మీ కేశాలను కాపాడుటనే సాధనం మీ చేతులోనే వున్నది...అది ఎంతో సులభం, మీ కేశ సౌందర్యాన్ని కాపాడుతూ నేటంతుప యెంతో సహాయకారిగా నుంటుంది.

... ఒక్క సీసా

కామినియా నూనె (రిజిస్టర్డు)

అంతనని చేస్తుంది...మరపునపరాదు...దాని పూర్వమైన సువాసన దాని పేరుగలదే సుకోమలంగా పుంటుంది. ప్రతిచోట అమ్మబడును. సోల్ ఏజంట్లు:

ఆంగ్లో ఇండియన్ డ్రగ్ అండ్ కెమికల్ కంపెనీ,

బొంబాయి, 2 No. R


## పల్లవు భూమి అమ్మకము

గోదావరిజిల్లా, ఏలూరుతాలూకా, పోడూరు గ్రామములో, మాకున్న యా 40 0 లు పల్లపుభూమి, యా 1-కి రు. 2,000/-లకు అమ్ముచున్నాము. వివరములకు యీ క్రింది ఎడ్రసుకు వ్రాయుడు.

మాగంటి వీరబ్రహ్మం,
సోమవరప్పాడు, ఏలూరు తాలూకా, ఏలూరుపోస్టు, వి॥ గో॥ జిల్లా.

## ఆంధ్రరాష్ట్ర ద్వితీయ పశుప్రదర్శనము

చుండూరు

తెనాలితాలూకా చుండూరు గ్రామంలో శ్రీ నాలోకేశ్వరస్వామివారి రథసప్తమి జాతరోత్సవ సందర్భంలో ఆంధ్రరాష్ట్ర ద్వితీయ పశుప్రదర్శనము నూతన పద్ధతులతో జరుపబడును, వివరములు ముందుగ ప్రకటింపబడును. ఇట్లు

గాదె నాగభూషణరెడ్డి,
అధ్యక్షుడు.

చుండూరు,
30-1-44.

## H. P. P.

### ఏ డీలరైన అమ్ముటకు నిరాకరిస్తే.....

ప్రత్యేకంగా కంట్రోలుచేయబడిన ఆహారధాన్యాలు, యితరవస్తువులు తప్ప, ఏ డీలరయిన ఒక వస్తువును అమ్ముటకు నిరాకరిస్తే, దాచుటను యెక్కువ లాభములను పొందుటను నివారించు 1943 అర్డినెన్సు 9-వ సెక్షనుక్రింద నేరము చేసినవారగుచున్నారు.

అట్టి నేరములను యితర పూర్లలో సివిల్ సప్లయిస్ ఆఫీసరుగారికిని, మద్రాసు సిటీలో సివిల్ సప్లైస్ కమిషనరు గారికిని విన్నవించుడు.

జ్ఞాపకముంచుకొనుడు:- ప్రతికొనుగోలుదారు ఒక ఇన్‌స్పెక్టరుగా పనిచేసిననే గాని అర్డినెన్సు జయప్రదముగా అమలుజరుగదన్న విషయమును జ్ఞాపకముంచుకొనుడు.

## శ్రీశైలక్షేత్రం - మహాశివరాత్రి వుత్సవం

### 22-2-44

ఈ సంవత్సరము వర్షాధిక్యతనే శ్రీశైలక్షేత్రమందును, మార్గమధ్యమున పెద్ద చెరువు, శిఖరేశ్వరములందు, నీరు, చాలినంతకలదు.

మార్గమధ్యమున చలివేంద్రములు పెట్టు యేర్పాట్లు చేయబడును.

ఆహారపదార్థములు అమ్ముటకై సహకారసంఘమువారు తగిన యేర్పాట్లుచేసెదరు.

త్రోవలో బండిబాడుగలు, కూలీలు అత్యధికముగ నుందును.

యాత్రీకులు దినుటకు తగు పెట్లు నిర్మింపబడును. ముందుగా తెల్పినచో గదులు ప్రత్యేకించి యుంచబడును.

కోవెలకుంట్ల,
24-1-1944.

పాన్యం రామయ్య,
శ్రీశైల పరిపాలన సంఘాధ్యక్షుడు.

## గుమాస్తాలు, స్టోరుకీపర్ల ఉద్యోగములు

ఆవడి, విశాఖపట్టణములందు, ఇంజనీర్ స్టోర్సు డిపోలలో చిగువ తెలిపిన గ్రేడుల జీతములపై తాత్కాలిక ఉద్యోగములందు పనిచేయుటకు దరఖాస్తులు కోరబడుచున్నవి.

| | జీతము లు కనిష్ఠము | గరిష్ఠము |
|---|---|---|
| యెలెక్ట్రికల్ మరియు మెకానికల్ సూపరింటెండెంటులు | రు. 90/- | రు. 250/- |
| ఫర్నీచరు, స్టోరుల సూపర్‌వైజర్లు ... ... | ,, 60/- | ,, 175/- |
| స్టోర్‌కీపర్లు అప్పర్ డివిజన్ ... ... | ,, 70/- | ,, 120/- |
| ,, లోయర్ డివిజన్ ... ... | ,, 40/- | ,, 85/- |
| గుమాస్తాలు అప్పర్ డివిజన్ ... ... | ,, 95/- | ,, 300/- |
| ,, లోయర్ డివిజన్ ... ... | ,, 45/- | ,, 100/- |

పైన తెలిపిన జీతములెట్లు యింక్రిమెంట్లు కలిగినవి కావు. ఉద్యోగములకు పింఛనులు లేవు. వ్యక్తుల జీతములు యోగ్యతల ననుసరించి పైన తెలిపినట్లు పరిమితిలో నిర్ణయింపబడి, వారివారి శక్తిసామర్థ్యములనుబట్టి దరిమిలా అప్పుడప్పుడు హెచ్చింపబడును.

అంగీకరింపబడిన అభ్యర్థులు మొదట మూడుమాసములకు మించని ట్రెయినింగు కొరకు, బొంబాయిలోకియాలో ఒక సస్థాపితమును డిపోకు పంపబడుదురు. తరువాత వారు శిక్షణలు కొనబడిన స్థలములనుబట్టి ఆవడిలోగాని, విశాఖపట్టణములోగాని యింజనీర్ స్టోర్సుడిపోలలో ఉద్యోగము లొసంగబడుదురు.

అభ్యర్థులు తమ దరఖాస్తులను, యోగ్యతాపత్రముల నకళ్లతో స్వహస్తాలతో మొదట దిగువ అడ్రసుకు పంపవలెను.

S. O. R. E. II (LIAISON) MADRAS
Parry's Old Buildings, 1 Line Beach, Madras.

సదరు దరఖాస్తులు 1944 ఫిబ్రవరి 14 వ తేదీకి మించకుండ పంపవలెను.

అట్టి దరఖాస్తులనుండి పరీక్షను చేయబడి, అభ్యర్థులు మద్రాసులోగాని, విశాఖపట్టణములోగాని ఒక నిర్ణీతమగు తేదీన సందర్శనమునకు పిలువబడుదురు.

అభ్యర్థులు, తమ దరఖాస్తుచేసిన ఉద్యోగము పేరు, దిగువ వివరములను తెలియపరచవలెను.

(ఎ) పేరు, అడ్రసు.
(బి) వయస్సు.
(సి) విద్యాభిదేతర యోగ్యతలు.

1. యెలెక్ట్రికల్ మరియు మెకానికల్ యింజనీరింగు సూపరింటెండెంటుల ఉద్యోగములకు, అభ్యర్థులు, స్వయముగా పద్ధతిపూర్వ అనుభవము కలిగియుండి, యెలెక్ట్రికల్ మరియు మెకానికల్ స్టోరులను సుస్థపట్ట జాలియుండవలెను. ఇంజనీరింగులో యూనివర్సిటీ డిగ్రీ పొందియుండుట మంచిది. అయినే నిధిగా డిగ్రీ పొందియుండవలసిన అవసరము లేదు.

2. ఫర్నీచరు, స్టోరుల సూపర్‌వైజరులు, స్టోర్‌కీపర్లు, గుమాస్తాల ఉద్యోగములకు, ఎస్. ఎస్. ఎల్. సి. విద్యాయోగ్యతగాని, లేదా దానికి సమానమైన స్వానుభవము గాని కలిగియుండవలెను.

(సి) జతగల అనుభవము.

(యి) ప్రస్తుతపు ఉద్యోగము: గవర్నమెంటులోగాని, యుద్ధానికి చేయుచున్న సంస్థలోగాని యిదివరకే పనిచేయుచున్నట్లయితే, పైన తెలిపిన యుద్యోగములలో ఒకదానికి దరఖాస్తుచేయుటకు అనుమతిని మంజూరుచేయుచు, ప్రస్తుత ప్రస్తుతపు యజమానినుండి లిఖితలో ఉత్తరము.

C. C. R. REYNOLDS, MAJOR I. E.
S. O. R. E. II (L. Madras.






వాడు "ముఖికివలని అపాయము" నుండి కాపాడబడుటకు నీవు కృతజ్ఞత కలిగివుండవూ

ఏదైనను ఒక జంతువులో ముడ్డులాడకుండా పూడుకోదు. బాలునికి జంతువులంటే మిక్కిలి యిష్టము. తనయొక్క ప్రియమైన జంతువు దుమ్ములో పొర్లాడుచున్నను అతని ప్రేమ తగ్గదు. లైఫ్‌బాయ్ అలవాటు ముందుట నిజముగా దీవన యగుచున్నది. లేని యెడల అతడు యెటువంటి ముఖికిలో నిండిపుండే వాడో.

శ్రీఘ్రముగ వచ్చు అపాయమునుండి లైఫ్‌బాయ్ కాపాడక పోయిన యెడల కళ్లకు విచారమునకు అంతు వుండేది కాదు. ముఖికిలో అపాయకరమైన క్రిమికీటకము లున్నవనియు, అవి విద్దలను జబ్బు గలుగచేసి రోగమును వ్యాపింప చేయుననియు మనకందరికిని తెలియును. కాని విద్దలను అనుసరించి లైఫ్‌బాయ్‌తో స్నానము జేయించిన వ్యాధుల బయటకు కారణము లేదు. లైఫ్‌బాయ్ ఒక విషక్రిమినాశన సబ్బు. ఇది ఆరోగ్యమును కాపాడగల మూంపస్తుపును గలిగి యుండుటచే లోకప్రఖ్యాతి పొందినది. హిందూదేశములో యిటువంటి రక్షణశక్తియే యితర సబ్బు నందునులేదు.



ఇప్పుడు మైసూరు కాగితంలో వచ్చుచున్నది

లైఫ్‌బాయ్
మంచి సబ్బుల్లోకి ఉత్తమమైనది
ఇది మంచి అలవాటు

L. 49-169 TL LEVER BROTHERS (INDIA) LIMITED

ఫ్యాక్టరీ - "తిరుచినాపల్లి" Telegrams: "Santha" Trichinopoly.

ఒరిజినల్

# శాంతా వజ్రములు

మిక్కిలి ప్రకాశమైనవి

రిజిస్టర్డు రిజిస్టర్డు

నెం. 61228 రు నెం. 61229 రు

కమ్మల్ సైజు కమలం 1-కి రు. 1-4-0 బేసరిసైజు కమలం 1-కి రు. 1-0-0

కమ్మల్ సైజు రాయల్ స్టార్ వజ్రములు బేసరిసైజు కమలం1-కిరు. 1-0 కమలం 1-కిఅణా 14

రాళ్లుపెట్టిన నగలు ఆర్డర్లు పట్టి చేసి ఇవ్వబడును. బజటూరు ఆర్డర్లు వెంటనే గమనింపబడును.

ప్రొప్రయిటరు:— వి. పి. నరసిమ్మలు నాయుడు,

షరాపు వ్యాపారి, పెద్దబజారువీధి, తిరుచినాపల్లి.

Cigarette Prices

THESE ARE THE MAXIMUM RETAIL PRICES NOTIFIED BY GOVERNMENT

## గవర్నమెంటువారిచే ప్రకటింపబడిన

గరిష్ఠప్రమాణపు చిల్లరధరలు దిగువనూపబడినవి.

| | | రు. | అ. | పై | | | రు. | అ. | పై |
|---|---|---|---|---|---|---|---|---|---|
| స్టేట్ ఎక్స్‌ప్రెస్ 999 | 50కి | 2 | 0 | 0 | మిలిటెంట్ | 10కి | 0 | 2 | 0 |
| స్టేట్ ఎక్స్‌ప్రెస్ 555 | 50కి | 1 | 14 | 0 | ఎ. ఎ. ఎ. | 10కి | 0 | 1 | 3 |
| క్రేవన్ "ఏ" | 50కి | 1 | 10 | 0 | జెట్స్ స్పెషల్స్ | | | | |
| విల్స్ గోల్డ్‌ఫ్లేక్ | 50కి | 1 | 6 | 0 | నవ్ కట్ | | | | |
| ప్లేయర్స్ డ్యూకెల్ | 50కి | 1 | 4 | 0 | గోల్డెన్ | | | | |
| ప్లేయర్స్ నేవికట్ | 50కి | 1 | 2 | 0 | నెప్చూన్ | | | | |
| మీడియం | | | | | సోర్ట్స్‌మన్ | | | | |
| ప్లేయర్స్ వర్జీనియా | | | | | అర్చర్ షా | 10కి | 0 | 1 | 0 |
| విల్స్ నేవికట్ | | | | | బ్యాట్ | | | | |
| అమెరికన్ కర్లీ | 20కి | 0 | 9 | 0 | హెడ్ | | | | |
| ప్లేయర్స్ డ్యూకెల్ | 10కి | 0 | 4 | 0 | బ్యాటిల్ ఆఫ్ | 10కి | 0 | 0 | 9 |
| ప్లేయర్స్ మాగ్నమ్ | | | | | దకార | | | | |
| డ్యూకెట్ మాగ్నమ్ | | | | | పెర్రో | | | | |
| ప్లేయర్స్ వర్జీనియా | 10కి | 0 | 3 | 6 | రెడ్ బడ్జ్ | | | | |
| విల్స్ నేవికట్ | | | | | రెడ్ లాంప్ | | | | |
| నిజామ్ | 10కి | 0 | 3 | 0 | ఇలెగ్రాస్ | | | | |
| పాసింగ్ షో | 10కి | 0 | 2 | 6 | టైగర్ | | | | |
| హనీ డ్యూ | | | | | వాచ్ | | | | |
| కరోనెట్ ప్రైజ్‌బుల్‌కట్ | | | | | గోల్డెన్ త్రీ | | | | |

పై ఖరీదులకన్న హెచ్చుగా చెల్లింపవద్దు.

DO NOT PAY MORE

నోటిఫికేషన్‌నుండి

సిగరెట్లపు స్థానికముగాని, రాష్ట్రీయముగాని పన్ను చెల్లింపదలచినచోట్లు, ఆస్థలమందలి డీలర్లు, పన్నుకు సరిపోవునంత మాత్రము పై గరిష్ఠప్రమాణపు ధరలకంటె హెచ్చుగా వసూలు చేయవచ్చును.

ISSUED BY

THE IMPERIAL TOBACCO CO. OF INDIA LTD.

C.P.12

బహిష్టు నిలిచిపోయి సంతాప పడుచున్న స్త్రీ "ఆక్టిమన్" బిళ్లలు వాడవలెను.

ఆక్టిమన్ నిరపాయకరమైనది. గుణమిచ్చును ఏ కారణమువల్ల నిలిచిపోయిన బహిష్టు అయినను, 24 గంటలలో చక్కబడును. గత 30 యేండ్ల నుండి డాక్టర్లు వాడుచున్నారు.

నోటు:—ఈ బిళ్లలు గర్భిణీ స్త్రీలకు వాడగూడదు. ఇతరులకు ఒకసీసా చాలును (ఇంగ్లండులో తయారైనది)

ఖరీదు పూర్తి పెట్టె రు. 7-8, సగం పెట్టె రు. 4-8, వి. పి. చార్జీ వేరు.

అన్నిరకాల కెమికల్ అండ్ మెకానికల్ కాంట్రాసెప్టివులు దొరకును.

స్త్రీల గర్భనిరోధానికి ఆప్టిలెట్ గర్భనిరోధి జెల్లి (ఇంగ్లండులో తయారైనది) 1-కి రు. 3-8

బయోఫోం గర్భనిరోధి చూర్ణం (ఇంగ్లండులో తయారైనది) 1-కి రు. 2-0

పోస్టేజి వేరు.

పురుషులకు రక్షిత సాధనములు

| | | | |
|---|---|---|---|
| వెరో టెక్స్ ఫ్రెంచి లెబర్స్ (మేలురకము) | డజన్ | రు. 2-8 | పోస్టేజి వేరు |
| వెరో టెక్స్ ఫ్రెంచి లెబర్స్ | డజన్ | రు. 2-8 | వి. పి.—రు. 1/- లోపు ఆర్డర్లకు పోస్టల్ అర్డరు గాని లేక 1½ స్టాంపులు గాని పంపుడు. |
| తిక్ వాషబుల్ పారగన్స్ | ,, | రు. 7-8 | |
| లే టెక్స్ అమెరికన్ టిప్స్ (మేలురకం వర్జిన్ మాల్టు) | | రు. 7-8 | |

బాబులు యింగ్లీషులో వ్రాయుడు.

VERONA TRADING CO., Davar House, Opp., Kitab Mahal 199, Hornby Road, BOMBAY I.

స్టాకులు దొరకుచోటు: బెజవాడ మెడికల్ స్టోర్సు, బెజవాడ.

## సేవాసదను హాస్టలు

తిరువాంకూరు మహారాణిగారు శంకుస్థాపనోత్సవం జరుపుట

మదరాసు, ఫిబ్రవరి 1:

మదరాసు సేవాసదను హాస్టలు శంకుస్థాపనోత్సవము శ్రీ సేతు పార్వతీబాయి, తిరువాంకూరు మహారాణిగారు నిన్నసాయంకాలం జరిపిరి. ఇందునిమిత్తమై అలగప్పచెట్టిగారు సుమారు రూ 75 వేలు యిచ్చిరి. ప్రత్యేకంగా పెద్దపందిరివేసి, అలంకరించిరి. ఓరిలో పెద్ద లనేకులు ఆహ్వానింపబడిరి. గవర్నరు సతి, తిరువాంకూరు మహారాజు, వారిరిల్లి సేతు పార్వతీబాయి, తెమ్మడు, పెద్దలు, బొమరది, దివాను సర్ సి. పి. రామస్వామి అయ్యరు, రాజా సర్ అన్నామలై చెట్టి, గౌ॥ శ్రీనివాసశాస్త్రి, ఆదంచేలు, రుక్మిణీదేవి మున్నగువారలందరికి సేవాసదను స్థాపకులగు సర్ ఎం. వెంకటసుబ్బరావు దంపతులు పూలమాలలువేసి సన్మానించిరి. సభా మందిరం ద్వారంనుండి మొదలుగా 10 మంది బాలికలు నృత్యంచేయుచు అతిథులకు వేదికవద్దకు మార్గం చూపిరి.

సర్ వెంకటసుబ్బరావుగారు స్వాగతోపన్యాసము నొసగుచు, మహారాణీ గారు యీసంస్థకు వచ్చుటకిచ్చిన మహదోపకారమనియు, శ్రీలు విద్యాభివృద్ధికై తలపెట్టబడిన యీసంస్థయెడల తిరువాంకూరు రాజవంశంవారు సర్వదా ఆదరాభిమానములను చూపుచున్నారనియు తెలిపిరి. శ్రీ విద్యాభివృద్ధియందును, హరిజన దేవాలయప్రవేశం విషయమునందును తిరువాంకూరు ప్రభుత్వం ముందంజవేసినదనియు మదరాసు సేవాసదనంకూడ ఆ రెండు కార్యములను సాధింపదలచినదనియు చెప్పిరి. తమ సంస్థయందున్న 00 మంది విద్యార్థినులలో 250 మంది యిందే నివాసముండుచున్నారనియు, వారిలో పెక్కండ్రు అనాథలు కనక సదనమే పోషించవలసి యున్నదనియు, యిందు విద్యయేగాక వృత్తులుకూడ నేర్పుచున్నామనియు, కనుక సర్వదా బయటవారి సహాయముపై ఆధారపడి యున్నామనియు, డా॥ అలగప్పచెట్టిగారి హాస్టలు దానము వందలకొలది విద్యార్థినులకు అనేక తరముల వరకు చిరస్మరణీయం గా నుండునని యు చెప్పిరి.

మహారాణీని శంకుస్థాపనోత్సవం జరుపగోరుచు రాజా అన్నామలై చెట్టిగారు స్టంపుగా ఉపన్యసించిరి.

గౌ॥ శ్రీనివాసశాస్త్రిగారు పన్యసించుచు, అలగప్పచెట్టిగారి దానాలు దక్షిణ ఇండియా నప్పుడే అబ్బురపరచుటేగాక, త్వరగ అధికాదాయములను పెంచుకొనుచు ఎట్లు వినియోగించాలో తెలియని యితరులకు పాఠాలు చెప్పుచున్నవనిరి. తిరువాంకూరు మహారాణీగారు యీ హాస్టలులో పక్షీలు బల్లలు వగయిరా కొరకు రూ 10,000 యిచ్చినట్లు ప్రకటించుటకు సంతసమగుచున్నదనిరి.

మిసు సి. కె. కౌసల్యగారు కూడ ఉపన్యసించినమిమ్మట, మహారాణి వేదికదిగి, శంకుస్థాపన గావించిన మిమ్మట ఇలా ఉపన్యసించిరి:

ఈ కార్యము నతిసంతోషంతో చేయుచున్నాను. ఈ హాస్టలు అలగప్పచెట్టిగారి స్మారకశిలగనే గాక, సర్ వెంకట సుబ్బరావుగార్ల నామములను కూడ చిరస్మరణీయ మొనరించును. పరుగారేండ్ల క్రిందట 10 మంది విద్యార్థినులతో ప్రారంభమయిన యీ విద్యాసంస్థ నగరంలో సంఘ సేవాకేంద్రములలో ప్రధాన మయినదిగా పెరుగుట ముదావహము. వెంకట సుబ్బరావు దంపతుల ఔదార్యము స్థిరమయిన సంస్థగ నిలచినది. ఈ సంస్థయందు అన్నిరకముల విద్యలు కళలు వృత్తులు నేర్పుచున్నారు. పండ్రెండుమంది బాలికలకు ప్రత్యేకంగా నొక భవనం చూచిన ఒక ఉపాధ్యాయిని శిక్షణక్రింద నుంచదలచిరి. అందువల్ల బాలికలు మంచి గుణములు కలిగి బాగుగ తయారు కాగలరు. సేవాధర్మము అలవరచుకొనగలరు. ఇందు అన్ని తరగతులవారికి అన్ని జాతులవారికి ప్రవేశం కలిగియుండుట మెచ్చదగియున్నది. ఇది స్థాపించినందుకు మదరాసు నగరం వెంకటసుబ్బరావులకు యెంతయు ఋణపడియున్నదనిరి.

టి. ఆర్. వెంకటరామశాస్త్రిగారు, అతిథులకు వందనము లర్పించిన మిమ్మట సేవాసదనం బాలికల నృత్యవినోదములతో సభ ముగిసెను.

## మదరాసు రేడియో

3-2-1944 గురువారం

(వి. యు. యం. 211 మీటర్లు.) ఉద. 8-30; మ. 1-0 టి. కే. రామమూర్తి (ఫిడేలు) 2-10 బి. రజనీకాంతరావు. 2-30 హైస్కూల్లకై తెలుగులో ప్రసారం. 3-0 శిక్షార్థులు. సా. 5-0 యూరోపియన్ సంగీతం. 5-30 ఏ. నారాయణప్ప. రా. 7-0 బి. జయమ్మ, 8-0 బి. జయమ్మ. 8-30 గోష్ఠిగానం. 8-45 ఏ. వి. నారాయణప్ప. 10-0 ప్రయోగ నరసింహశాస్త్రి.

మదరాసు 2. ఉ. 7-40; మధ్యా. 2-5 తెలుగులో వార్తలు. రా. 7-0 యుద్ధనివర్త (తెలుగు) 7-10 గ్రామీయులకై తెలుగులో ప్రసారం.

## ఆర్యవైశ్య మహాసభ

వైశ్య విద్యానిధి

మద్రాసు పచ్చియప్ప కళాశాలా భవనమందు, 1944 జనవరి 10 వ తేదీ కీ. శే. రావు బహదూరు ఉప్పుటూరి తిరువేంగడస్వామి శెట్టి, శ్రీ వి. సింగారవేలు మొదలియారు గారు, తిరువేంగడస్వామిశెట్టిగారు పచ్చియప్ప కళాశాలా భవన నిర్మాణమునకు 20,000 రూపాయలను, శ్రీ సింగారవేలు మొదలియారుగారు 10,000 రూపాయలను ఇచ్చిరి. తిరువేంగడస్వామి శెట్టిగారు తమ మరణానంతరము తమ యాస్తిని వైశ్యవిద్యార్థులకు విలువగల తమ యాస్తిని వైశ్యవిద్యార్థుల వినియోగము నిమిత్తము పచ్చియప్ప కళాశాలాపాలకవర్గమువారికి వశపరచిరి.

మన రాజధానిలో వైశ్యబృందము, ఈ గొప్ప వైశ్య ధర్మనిధియొక్క లాభమును పొందనును. ఈ నిధినుండి వచ్చెడి ఆదాయము సంవత్సరమునకు 20,000 లేక 30,000 రూపాయలు అని తెలియుచున్నది. విశాఖపట్టణములోగాని, గుంటూరులోగాని, తిరునెల్వేలిలోగాని, మద్రాసులోగాని, అనంతపురములోగాని, మరి యేయూరలైనగాని, ఏ కళాశాలయందైనగాని చదువుకొనుచుండువారు, స్త్రీలైనను పురుషులైనను, ఈ నిధియొక్క ప్రయోజనమును పొందవచ్చు యున్నారు. యుద్ధానంతరము పరిశ్రమవిద్యను వాణిజ్యవిద్యను అభ్యసించుటకు పరదేశములకు వెళ్లువారును, దేశమందే విభిన్న విద్యలందు పరిశోధనలు సలుపువారును, గొప్ప గొప్ప పోటీపరీక్షలకు వెళ్లువారును తగినంత సహాయము పొందుటకు వసతి యేర్పడి యున్నది. తమ చేతనుండిన అర్థికాభివృద్ధి విధానము ఇప్పుడు పరహస్తగతమగుటను ఆర్యవైశ్య లోకము గ్రహించి, సంఘము ఉన్నతస్థితికి వచ్చుటకును, దేశ కల్యాణమునకు తోడ్పడుటకును పూనుకొనవలసి యున్నది.

తం॥ భగవంతంగుప్త,
కార్యదర్శి.

## అఖిలభారత రైతుమహాసభ

బెజవాడ, జనవరి 29:—

ఆట్టను అఖిలభారత రైతు మహాసభ యీ సంవత్సరం మార్చి 14, 15 తేదీల్లో బెజవాడలో జరుగబోతోంది.

ఈ వార్షిక సమావేశానికి భారతరైతు నాయకులు శ్రీ స్వామి సహజానంద సరస్వతి, బంకిం ముఖర్జీ, బాబా సోహనసింగ్ భాక్నా, మహాపండిత రాహుల్ సాంకృత్యాయన్, ముజఫర్ అహమ్మద్, నంబూద్రిపాద్ మొదలగువారు వస్తున్నారు. ఈ రైతు మహాసభా సందర్భంలోనే అఖిలభారత వ్యవసాయవస్తు ప్రదర్శనం, అఖిలభారత పశుప్రదర్శనం, వైజ్ఞానిక ప్రదర్శనం మొదలైన ప్రదర్శనాలు ఏర్పాటుచేయబడుతున్నాయి.

మహాసభకు విరాళాలను వసూలుచేయటానికై జిల్లా ఆంతటా రైతుసంఘపు ప్రచారకదళాలు సంచారం చేస్తున్నాయి. కాన జిల్లాలోని రైతుసోదరు లెల్లరూ విరివిగా విరాళాలనిచ్చి మన ఆంధ్రదేశంలో జరుగనున్న యీ అఖిలభారత రైతు మహాసభను విజయవంతంచేయవలసినదిగా ప్రార్థిస్తూ కృష్ణాజిల్లా రైతుసంఘ కార్యదర్శి వ్రాసినాడు.

## కడపలో మలేరియాజ్వరము

కడప, జనవరి 31:

ఇచట మలేరియాజ్వరము చాల తీవ్రముగా యున్నది. మలేరియాజ్వరము లేని ఇల్లే ఈ పట్టణములో కనపడదు. ప్రభుత్వము వారి ఆస్పత్రులు, ప్రయివేటు ఆస్పత్రులు మలేరియారోగులతో నిండిపోవుచున్నవి.

కడపజిల్లా కలెక్టరుగారైన శ్రీ ఎస్. కె. చెట్టారు, వి. పి. యస్. గారు ఈ పట్టణములో యుండు మలేరియా తీవ్రతను గూర్చి మునిసిపల్ కమిషనరుగారికి వ్రాయుచూ వెంటనే మలేరియాను ప్రతిఘటించు చర్యలకు పూనుకొనవలెనో, తామే స్వయముగా ఆ పనులను చేయించి అందుకగు ఖర్చు మున్సిపాలిటీపై వేయుదునని ఒక ఉత్తరము వ్రాసిరని తెలియుచున్నది.

## సాను భూతి సభ

బెజవాడ, జనవరి 30:

చీరాలపురవాసులును, అభినవ ప్రహ్లాదేత్యాది బిరుదాంకితులై ఆంధ్రదేశమున భక్తకోటికి చిరపరిచితులైన శ్రీ॥ శ్రీ॥ ములుకుట్ల లక్ష్మీనారాయణశాస్త్రిగారి ఆకస్మిక మరణమునకు విషాదపడుచు, వారి కుటుంబమునకు భక్తబృందమునకు సానుభూతిని వెల్లడించుచు, నిన్న ఇచటి శ్రోత్రియోత్తమలగడ్డ శ్రీ రామచంద్రయ్యగారి అధ్యక్షతను సానుభూతిసభ జరిగెను. మల్లాది రాఘవశాస్త్రి, నందూరి సుబ్రహ్మణ్యశాస్త్రిగార్లు ఉపన్యసించిరి. శాస్త్రిగారి భక్తకోటిలో ముఖ్యుడును, ఈ చిరి వైశ్య శిఖామణులలో నొకరును నందిపాటి జగన్నాయకులుగారు ఈ సభ నేర్పాటుచేసిరి.

పవిత్ర పరిమళించునది

40 ఏండ్లనుండి ప్రసిద్ధిగాంచినది ఒక్క మోతాదుచే గుణము

శెనెంటిల్ ప్యాకెట్ రు 0-20 40 మాత్రలపెట్టె 1-80 మలేరియాకో బెజవాడ మద్రాస్ 2/2, అరుణాచలం పేటెంటు కారులేనరు

## స్థానిక వార్తలు

రాకపోకలు

మదరాసు, ఫిబ్రవరి 1:—

సర్ సి. పి. రామస్వామి అయ్యరుగారు తిరువాంకూరు దివాను, నిన్న రాత్రి తిరువనంతపురమునకు వెళ్లిరి.

వ్యవసాయశాఖ డైరెక్టరు శ్రీ పి. పెరియ. రామచెట్టిగారు బొంబాయి నుండి నిన్న సాయంత్రం మదరాసుకు తిరిగివచ్చిరి.

సర్ హ్యూహెడ్ బి. సి. యస్. గారు గవర్నరు అడ్వైజరు, నిన్నరాత్రి విశాఖపట్నమునకు, రా॥ బి॥ యస్. గోవిందరాజ అయ్యంగారు పి. డబ్లు. డి. చీఫ్ ఇంజనీరు బెంగుళూరునకు వెళ్లిరి.

శ్రీ కప్పగంతుల సుబ్బారావుగారి పెరోలు పొడుదల

మదరాసు, ఫిబ్రవరి 1:

శ్రీకాకుళంలో కిడ్నింపబడి, తదనంతరం తంజావూరు జిల్లాలో డిటెన్యూగా నుంచబడిన శ్రీ కప్పగంతుల సుబ్బారావుగారిని వి. ఎ. బి. ఎల్., ఒక నెల పెరోలుపై విడుదల చేయుటకు ప్రభుత్వంవారు ఉత్తరువు చేసిరి.

కట్టెల లేపనింగు

మదరాసు నగరంలో కట్టెల లేపనింగు రెండువారాలలోగా ప్రారంభింపబడునని తెలియుచున్నది. ప్రతిదినం సరకు దిగుమతి యగుచున్నది.

ఉద్యోగి సెలవు

ఎం. భవానిశంకరరావుగారు, డిప్టీ కలక్టరు 2 నెలలు సెలవొసంగబడిరి.

తమిళనాడు తంతుకార సంఘ నూతన కార్యదర్శి

తిరుప్పూరు, జనవరి 31:—

అఖిలభారత తంతుకార సంఘ తమిళనాడు శాఖకు శ్రీ రామస్వామిగారు కార్యదర్శిగా ఫిబ్రవరి 1 వ తేదీ నుండి నియమితులైయున్నారు.

## ప్రెసిడెన్సీ కాలేజి

హెడ్ గుమాస్తా అరెస్టు

మదరాసు, జనవరి 31:—

ఒకవారం క్రింద ప్రెసిడెన్సీ కాలేజి ఆఫీసు గదిలో రూ 7400 గల ఒక కవరు దొంగతనంపోయిన సందర్భమున పోలీసువారు ప్రెసిడెన్సీ కాలేజి హెడ్‌గుమాస్తా శ్రీ పి. జి. రామనాథయ్యరును కాలేజి ధనము అక్రమముగా దుర్వినియోగపరుచుకొనినేనను నేరమునకై అరెస్టుచేసి అతనిని యీదినం బెయిలుమీద వదిలిరి.

సెంబియం పంచాయతీ

మదరాసుకి చేరియున్న సెంబియం పంచాయతీయందు శానిటరీ ఆరోగ్య పరిక్షణములు సరిగచేసినందున, ఆ పనులు కొల్పోకేమను వారు నిర్వహించునట్లు యేర్పాటు చేయగోరుచు అడ్వైజరు టి. ఆస్టిన్‌గారిదర్శకు, పి. ఆర్. కె. శర్మగారు, జె. ఆర్. హాట్కిన్సు, స్కాటు మున్నగువారు రాయబారం చేయలిరి.

---

చల్లపల్లి సహకారసంఘం వార్షికోత్సవం

చల్లపల్లి, జనవరి 30:—

చల్లపల్లి కో ఆపరేటివు స్టోర్సు ప్రథమ వార్షికోత్సవము చంద్ర రామలింగయ్యగారి అధ్యక్షతక్రింద జనవరి 28 వ తేదీ సాయంత్రం 5 గం. శ్రీ సరస్వతీటాకీసు హాలులో జరిగినది. కో ఆపరేటివు జాయింటు రిజిస్ట్రారువారైన కె. సుబ్రహ్మణ్యనాయుడు గారు ఆంధ్ర రాష్ట్ర రైతు సంఘసహాయ కార్యదర్శి ముక్కామలనాగభూషణంగారు పంపిన అభినందన సందేశములు చదువబడినవి. కార్యదర్శి వార్షిక నివేదికలో యీ తేదీవరకు యీ స్టోర్సులో 631 మంది సభ్యులు కలిగి రు 9995/- షేరు ధనము కలిగి యున్నదనియు, రెండు బ్రాంచీలు, ఒక చౌకబట్టల దుకాణమున్నూ స్థాపింపబడినవనియున్నూ, సుమారు రు 45 వేల రూపాయల సరుకును 50 వేల మంది ప్రజలకు అందజేయబడిన వనియు తెలియబరచినారు.

స్టోర్సు అధ్యక్షులు కొల్లి గురుప్రసాదరావు యల్. బి. యమ్. గారు అభినందన సందేశములు పంపినవారికిన్ని, సభాధ్యక్షులవారికిన్ని, అడుగగనే తమ హాలును ఇచ్చిన శ్రీమంతు రాజాయార్లగడ్డ గురునాథప్రసాద్ గారికిన్ని, సభికులకు తమ అభినందనములను తెలియపరుస్తూ సభను ముగించినారు.

## మదరాసు ధరలు

మదరాసు, ఫిబ్రవరి 1:—

వేరుసెనగ: (531 పౌ॥ బా॥ 1 కి ఎక్సు కోస్తా గిద్దంగుల) ప్రొత్తరకం పెద్దరకపు రు. స్టాకులేదు డిటో అపేరురకం 68-2-0 బు 70-8-0 వేరుసెనగ నూనె (ఇంగ్లీసు కాండి 500 పౌనుగలది) 1 కి చెక్కురకం స్టాకులేదు ఎక్సుపెల్లర్ సేల్స్‌టాక్సుతోసహా 170-0-0 పెంకాయనూనె 38 పౌనుగలది 1 కి 19-5-9; కొబ్బరికాయలు (సిలోను రకం) 1100 కి 130-0-0, 150-0-0; రెండో రకం కొబరిచరి 95-0-0, 105-0-0; ఆముదము (బర్మా తిరివెరు) ఎక్సుపెల్లరు పర్ ఇంగ్లీసు కాండి 500 పౌనుగలది 1 వ రకం 210-0-0.

పత్తెర: కాన్పూరు 48-8-9, 49-8-3.

బంగారు, వెండి: నవరసు 1-కి (దోసు రకం) రు. 49-4-6; నవరసు 1 కి (విజ్జరపర) 49-5-6; పెట్టా బంగారు తులం 71-7-6; గోల్డు మోహరు॥ 1 కి 71-0-0; నీరువెండి తులము 100 కి (కెడి) 122-0-0; తులంవెండి 1 కి 1-4-0.

లోహపు దూలాలు: ఇనుము చప్పటిపీలలు 1" బు 1-10-0; 2" నుండి 3" వరకు 1 కి 1-0-0; 3" నుండి 6" వరకు 1-0-0; ఇనుము రౌండు దూలములు పిరింగు 1 కి 2-12-0; 4-8-0 చేతపంపులు సెం. 2 36-0-0 ఇంగ్లీషు. చేతపంపులు ఇండియను రకము 26-0-0; గొళ్లెరాతుల పంపులు 1¼" 1½" 12-0-0. బరాయలు ఇత్తడిమూతలు ½" 2-0-0. బరాయలు ఇత్తడిమూతలు ¾" 2-12-0 యం. ఎస్. ఉక్కు ఎదలపు పట్టెలు (హండ్రెడ్ వెయిటు) 40-0-0, 48-8-0; ఉక్కు బుడుసు రట్టీలు 60-0-0. ఎం. ఎస్. రౌండు రేకులు ¾" 25-0-0. ¾" 24-0-0. ½" 24-0-0; ఉక్కురేకులు 4"×2"×2" 13 రేకులకట్ట 50-0-0; మలాయి రేకు 26 బి. డబ్లు. జి. 60-0-0. 24 బి. డబ్లు. జి. 45-0-0. 22 బి. డబ్లు. జి. 55-0-0; మలాయి తగెలు 16 నుండి 18 వరకు 200-0-0. మలాయి తగెలు 20 నుండి 22 వరకు 300-0-0. 350-0-0; యం. యస్. అడ్డగడియలు పురలు 1 పౌ ¾" 1-4-0. ½" పైగ 1-0-0; ఇత్తడి గుండ్రపు రట్టీలు ¼" నుండి ¾" 2-13-0 యస్. బి. ¼" పైగ 2-14-0.

బొంబాయి ప్రత్తి ధరలు

బొంబాయి, ఫిబ్రవరి 1:—

మార్చి 476 0-0; మే 474-4-0; జూలై 478-8-0; వెండి, బంగారు ధరలు: వెండి 121-4-0; 119-0-0: బంగారు 71-1-0; 70-12-0; నవరసు 49-2-0.

న్యూయార్కు ప్రత్తి మార్కెటు

న్యూయార్కు, జనవరి 31:—

న్యూయార్కు ప్రత్తి: మార్చి 20·19/20·20; మే 19·90/19·90; జూలై 19·56/19·57; అక్టోబరు 19·15/19·15; డిసెంబరు 18·97 18·97; మిడ్లింగ్ హోజరు 20·03; మార్చి (గరిష్ఠధర) 20·29 (మధ్యాహ్నం 1 గం॥ 52 ని॥) లక్షు కనిష్ఠధర 20·19 (2-52 గం.)

మార్చి వాయిదా ధరలు

| | |
|---|---|
| నేటి ప్రారంభం పెం | 20·23 |
| నేటి ముగింపు పెం | 20·19 |

కనిష్ఠ

"సెగ, మూత్రపు మంట, చురుకు, పోటు, పచ్చ, ఎరుపు స్రావము తగ్గించును."

అన్ని మందుల షాపులలోను దొరకును.

ఒక మంత్రి పొగడ్త

Hon'ble Pandit Godavaris Misra, M.A., B.T., Minister, Orissa. 1344 2-12-43 CUTTACK.

The 29th November 1943.

This is to say that Messrs Reddy & Company of Gopalapuram, East Godavari District, have an effective system of treatment for leprosy. Of late a woman patient, whom I know very well, has been under their treatment for leprosy and made rapid progress in a couple of months. She is still under their treatment. I am confident from the extent of progress she has made that she will come round in a few months. I can say that Messrs Reddy & Company deserve thanks from the public for what they have been doing in the matter of combating the worst enemy of mankind, namely, leprosy. The system of treatment deserves to be considered by people in the medical profession

Minister, Finance, Education, Development and Publicity.

కుష్ఠు, బొల్లి, వగైరా చికిత్సకు రెడ్డి అండ్ కో, (రిజిస్టర్డు) గోపాలపురం, తూ॥ గోదావరి.

"లివరైన్"

పిల్లల కడుపులో పిల్లజాడ్యానికి

నవలలు-నాటకములు-కథలు-

నవల అనిన ఒకని జీవితమును రసవంతముగావర్ణించునది. నాటక మనిన ఒకని జీవితమును చమత్కారముగా చూపించునది. కథ అనిన ఒకని జీవితమునందలి రమ్యమైన ఒక ఘట్టమును విడమర్చి చెప్పునది. సరస్వతీ గ్రంథమండలివారి 45 నవలలు, 11 నాటకములు 25 కథల పుస్తకములు ఇందుకు పేరుబడినవి. సరస్వతీ పవర్ ప్రెస్, రాజమండ్రి.

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, No. 7 Thambu Chetty Street, G.T. Madras.